# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 7

గురువారం, జూలై 6, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సుప్రీం న్యాయమూర్తిగా ఉజ్జల్ భుయాన్



### కొలీజియం సిఫారసు

**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ను సుప్రీంకోర్టు జడ్జీగా పదోన్నతి కల్పిస్తూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం బుధవారం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్ వెంకటనారాయణ భట్టిని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టులో 34 మంది న్యాయ మూర్తుల పోస్టులకుగాను



## పార్టీయే నా శ్వాస



**అధిష్ఠానం నిర్ణయం శిరోధార్యం**
**అందరినీ కలుపుకొని పనిచేస్తా**
**క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ ముందు**
**కేంద్ర మంత్రి పదవికి రాజీనామా**
**అనారోగ్యం వల్లే భేటీకి వెళ్లలేదు: కిషన్‌రెడ్డి**
**ఈ నెల 8 తర్వాత అధ్యక్ష బాధ్యతల స్వీకరణ**

**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** పార్టీయే తన శ్వాస అని, తాను పార్టీ కోసం, పార్టీ సిద్ధాంతం కోసం పనిచేసే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తనని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీని తాను ఎప్పుడూ, ఏదీ అడగలేదని, అధిష్ఠానం గుర్తించి

2లో

# మార్పులు..సత్ఫలితం ఇస్తాయా?

**అధ్యక్షుడి మార్పుపై భిన్నాభిప్రాయాలు**
**ఈటెలకు కొత్త పదవి కత్తి మీద సామే**
**పరిస్థితులు బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారే అవకాశం**
**మరింత పెరగనున్న వర్గ పోరు**
**మోదీ వరంగల్ సభ సక్సెస్‌పై సస్పెన్స్**

**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** గత కొన్ని రోజులుగా స్తబ్దుగా, నిర్లిప్తంగా ఉన్న రాష్ట్ర బీజేపీలో ఒక్కసారిగా ఊహించని పరిణామాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను తొలగించి మళ్లీ కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించడం, కొన్నాళ్లుగా అంటీముట్టనట్టుగా ఉంటున్న ఈటెల రాజేందర్‌కు కీలకమైన ఎన్నికల నిర్వహణ కమిటీ బాధ్యతలు అప్పగించడం వంటి



నిర్ణయాలు ఒక్కసారిగా పార్టీ వర్గాలను విస్మయానికి గురి చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో.. ఇలాంటి కీలక నిర్ణయం వల్ల పార్టీకి కలిగే ప్రయోజనాలపై బేరీజులు మొదలయ్యాయి.

### కిషన్ రెడ్డి.. దూకుడు కొనసాగిస్తారా

బీజేపీ కొత్త అధ్యక్షుడిగా రెండోసారి ఎంపికైన కిషన్ రెడ్డి.. ఎన్నికల సమయంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా దూకుడుగా వ్యవహరిస్తారా? అనే ప్రశ్న పార్టీ శ్రేణుల్లో తలెత్తుతోంది. కారణం ఆయన వ్యక్తిగత వ్యవహార శైలి అనే మాటే వినిపిస్తోంది. పార్టీకి విధేయుడిగా ఉంటూ.. ఆచితూచి వ్యవహరించే కిషన్ రెడ్డి.. బండి సంజయ్ మాదిరిగా దూకుడుగా వెళ్లడం కష్టమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా స్వయంగా నిర్ణయాలు తీసుకునే వ్యక్తిత్వం కాకపోవడంతో రాష్ట్ర స్థాయిలో పరిణామాలపై వేగంగా స్పందించే విషయంలోనూ బీజేపీ వెనుకబడుతుందనే వ్యాఖ్యలు సైతం వినిపిస్తున్నాయి.

### అందరితో సమన్వయం ఎలా

కిషన్ రెడ్డి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడానికి మరో కారణంగా చెబుతున్న మాట.. ఆయనకు ఇప్పటికే ఈ పదవిలో అనుభవం ఉందని, పార్టీ వర్గాలను సమన్వయం చేసుకోవడంలో సక్సెస్ సాధిస్తారు అనేది. అయితే.. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, గతంలో కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా ఉన్నప్పటి పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయని.. పార్టీలో గ్రూపులు, వర్గాలు పెరిగాయని, ఇలాంటి పరిస్థితుల్లో అన్ని వర్గాలను సమన్వయం చేసుకోవడం కిషన్ రెడ్డికి కష్టం అవుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గత రెండేళ్లలో పార్టీలో వర్గాలు తారా స్థాయికి చేరుకున్నాయని.. దాని కారణంగా పార్టీలో సంక్షోభం ఏర్పడే

- మిగతా 2వ పేజీలో

## రాజగోపాల్‌రెడ్డికి కీలక పదవి

**బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియామకం**
**ఉమ్మడి జిల్లా చరిత్రలో మొదటిసారి అవకాశం**
**నిన్న పొంగులేటితో భేటీ, నేడు నియామక ఉత్తర్వులు**



**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కీలక పదవి దక్కింది. ఆయన్ను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లా చరిత్రలో కాషాయ పార్టీలో కీలక పదవి దక్కించుకున్న చరిత్ర కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి దక్కింది. మునుగోడు ఉప ఎన్నికకు ముందు రాజగోపాల్‌రెడ్డి కాషాయ కండువా కప్పుకున్నా రు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కేసీఆర్‌పై యుద్ధం ప్రకటించారు. కమలం గుర్తు పెద్దగా పరిచయం లేని మునుగోడు నియోజకవర్గంలో

2లో

## కాంగ్రెస్‌లో బీసీ లొల్లి

- అధిష్ఠానంపై సీనియర్ల తిరుగుబాటు
- పార్టీ ఓటమికి కారణం చెప్పిన పొన్నాల
- అడుక్కుంటే కానీ పదవులు ఇవ్వరా అని నిలదీసిన మాజీ మంత్రి
- ఒకే కులం గుప్పిట్లోకి కాంగ్రెస్ పార్టీ
- రాష్ట్ర బీసీ నేతల అసంతృప్తి గళం



**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** కాంగ్రెస్‌లో మళ్లీ లొల్లి మొదలైంది. పార్టీలోని బీసీ నేతలు నిరసనగళం వినిపిస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి, సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య అధిష్ఠానంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ నేతలకు ప్రాధాన్యం లేకపోవడమే పార్టీ ఓటమికి కారణమని, ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులోనూ పార్టీ గెలుపు కష్టమేనని తేల్చి చెప్పారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ అధిష్ఠానం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో బీసీలకు ఆత్మగౌరవం, గుర్తింపు, అవకాశం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అడుక్కుంటే కానీ పదవులు ఇవ్వరా? అని నిలదీశారు. బీసీ నేతలను విస్మరించబట్టే పార్టీ దిగజారిపోయిందని, ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే భవిష్యత్తులో పార్టీ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని హెచ్చరించారు. మరో సీనియర్ నేత వీ హన్మంతరావు కూడా బీసీ రాగం ఎత్తుకున్నారు. పార్టీలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఒకే సామాజిక వర్గానికి అందలం

పార్టీలో చాలాకాలంగా ఒకే సామాజిక వర్గం అధికారం చెలాయిస్తోంది. ఇప్పటికే రెడ్ల పార్టీగా పేరు పడిన కాంగ్రెస్‌లోకి ఇప్పుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చి చేరారు. రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జగ్గారెడ్డి, జీవన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి,

-2లో

## కిషన్ రెడ్డి, ఈటలకు శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్..



**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే ఈటల రాజేం దర్‌కు ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. వారి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నానన్నాని ట్విటర్ వేదికగా బండి సంజయ్ పేర్కొన్నారు.. “బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కిషన్‌రెడ్డి గారికి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గారికి అభినందనలు.



## సర్పంచ్ నవ్య వర్సెస్ ఎమ్మెల్యే రాజయ్య ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్

**వరంగల్:** సర్పంచ్ నవ్య వర్సెస్ ఎమ్మెల్యే రాజయ్య ఎపిసోడ్‌లో పోలీసులు బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. నవ్య ఆరోపణల్లో వాస్తవాలు లేవని పోలీసులు తేల్చారు. ఈ మేరకు జాతీయ మహిళా కమిషన్‌కు నివేదిక సమర్పించారు. రెండు పర్యాయాలు నోటీసులు ఇచ్చినా పోలీసులకు ఎలాంటి ఆధారాలూ నవ్య సమర్పించలేదు. నిర్ణీత సమయానికి ఆధారాలు సమర్పించని నేపథ్యంలో కేసు క్లోజ్ చేయవచ్చని పోలీసులకు నవ్య తెలిపారు. దీంతో నవ్య - రాజయ్య పంచాయతీకి తెర పడింది. తెలంగాణ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై మహిళా సర్పంచ్ లైంగిక ఆరోపణలు తీవ్ర దుమారం లేపిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే రాజయ్య తనను లైంగికంగా వేధిస్తున్నారంటూ హన్మకొండ జిల్లా జానకీపురం


2లో

## కూతురు ప్రేమ వివాహం చేసుకుందని

**బీఆర్ఎస్ సర్పంచ్ ఎంత పని చేశారంటే..**




**వరంగల్:** జిల్లాలోని నర్సంపేట మండలం ఇటుకాలపల్లిలో బీఆర్ఎస్ సర్పంచ్ రవిందర్ బరితెగించారు. కూతురు ప్రేమ వివాహం చేసుకుందనే ఆగ్రహంతో అబ్బాయి ఇంటితో పాటు నాలుగు ఇళ్లను సర్పంచ్ రవీందర్, అతడి అనుచరులు తగులబెట్టారు. ప్రేమించిన అబ్బాయి జలగం రంజిత్ రజకులు కావడమే వివాదానికి కారణంగా తెలుస్తోంది. ఇటుకాలపల్లి సర్పంచ్ రవీందర్ కూతురు కావ్య శ్రీ.. తనతో పాటు చదువుకుంటున్న రంజిత్‌ను ప్రేమించింది. వీరిద్దరు హనుమ కొండ శివారులోని హసన్‌పర్తి కాలేజీలో చదువు కుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరు మేజర్లు కావడంతో ప్రేమ వివాహం చేసుకున్నారు. కులాంతర వివాహం కావడంతో సహించలేని కావ్య శ్రీ తండ్రి రవీందర్ గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. వారం రోజుల్లో పలుమార్లు పంచాయతీ నిర్వహిం చారు. కూతరిని గ్రామానికి రప్పించేందుకు ప్రయత్నించారు. అయితే కూతరు కావ్య శ్రీ అందుకు ససేమిరా అనేసింది. అంతేకాకుండా ఓ సెల్ఫీవీడియోను తల్లిదండ్రులకు పంపించిన కావ్యశ్రీ.. తాను రజింత్‌తోనే ఉంటానని, ఎలాంటి గొడవలు చేయొద్దని.. తాను సంతోషంగా ఉన్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపింది. ఇక తన కూతురు రాద్దన్న ఉద్దేశ్యంతో రవీందర్ రెడ్డి ఆగ్రహంతో ఊగిపోయారు. కులాంతర వివాహం చేసుకున్న రంజిత్ ఇంటితో పాటు.. అతడి బంధువుల ఇంటిపై రవీందర్, అతడి అనుచరులు దాడి చేశారు. ఇంట్లోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. అంతేకాకుండా నాలుగు ఇండ్లకు నిప్పుపెట్టారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. మళ్లీ గ్రామంలో ఎలాంటి గొడవలు చోటు చేసుకోకుండా పోలీసులు పహారాకాస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



## సమిష్టి కృషితో విద్యుత్తు విజయాలు

**తలసరి విద్యుత్తులో రాష్ట్రమే టాప్**
**విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి**
**ఘనంగా ఉద్యోగుల సమ్మేళనం**

**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** దశాబ్దకాలంలో రాష్ట్రంలో సమిష్టి కృషితోనే విద్యుత్తు రంగంలో ఎన్నో విజయాలు సాధించగలిగామని విద్యుత్తు శాఖ మంత్రి జగదీశరెడ్డి తెలిపారు. తెలంగాణ స్టేట్ పవర్

- మిగతా 2వ పేజీలో

## పట్టణాభివృద్ధికి 1.21లక్షల కోట్లు

**9 ఏండ్లలో పట్టణాభివృద్ధికి వెచ్చించిన నిధులివి..**



**పట్టణాల్లోమార్పులు.. శామీర్‌పేట, మేడ్చల్ వైపు డబుల్ డెకర్ స్కైవేలు**
**హైదరాబాద్ నగరంలో నిరంతర నీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు**
**ప్రయాణికుల రద్దీ దృష్ట్యా మెట్రోరైళ్లలో బోగీల సంఖ్య పెంపు**
**ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కే తారకరామారావు వెల్లడి**
**పట్టణాభివృద్ధిపై తొమ్మిదేండ్ల ప్రగతి నివేదిక విడుదల**



**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** పట్టణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గడచిన తొమ్మిదేండ్ల (2014-23)లో రూ. 1,21 లక్షల కోట్లు ఖర్చుచేసిందని మున్సిపల్ శాఖ మంత్రి కే తారకరామారావు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004-14తో పోల్చితే తెలంగాణ రాష్ట్రంలో 9 ఏండ్లలోనే దాదాపు ఐదు రెట్లు అధికంగా నిధులు వెచ్చించినట్టు వెల్లడిం చారు. మంత్రి కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లోని మెట్రోరైల్ భవన్‌లో పట్టణాభివృద్ధి శాఖ తొమ్మిదేండ్ల ప్రగతి నివేదికను విడుదల చేశారు. సీఎం కేసీఆర్ మార్గదర్శనంలో వచ్చిన నూతన పురపాలక చట్టం, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాల వల్లనే పట్టణాల అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. రానున్న రోజుల్లో శామీర్‌పేట, మేడ్చల్ వైపు డబుల్ డెకర్ స్కైవేలు (రోడ్డు, మెట్రోరైలు మార్గాల కోసం) నిర్మించేందుకు, హైదరాబాద్‌లో నిరంతర నీటి సరఫరాకు కృషిచేస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ సూచన మేరకే అహ్మదాబాద్ తరహాలో జీహెచ్ఎంసీలో మున్సిపల్ బాండ్ల రూపంలో కొన్ని నిధులు సేకరించామని వెల్లడించారు. ప్రజలు హైదరాబాదే కాకుండా రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో వచ్చిన మార్పును గమనించాలని

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణలో వైద్యవిద్యలో విప్లవం

**కొత్తగా మరో 8 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు అనుమతులు**

**అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీలున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం**
**తుది దశకు కేసీఆర్ సంకల్పం**
**9 ఏండ్లలోనే 29 కాలేజీల ఏర్పాటు**
**10 వేలకు పెరగనున్న సీట్లు**
**స్వరాష్ట్రంలో మరో విప్లవమన్న మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** దేశ వైద్య రంగంలో తెలంగాణ సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నది. అన్ని జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉన్న ఏకైక రాష్ట్రంగా నిలువబోతున్నది. తెలంగాణలోని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సీఎం కేసీఆర్ సంకల్పం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు దశలవారీగా 25 జిల్లాల్లో వాటిని అందుబాటులోకి తెచ్చింది. మిగిలిన 8 జిల్లాల్లో మెడికల్ ఏర్పాటుకు తాజాగా అనుమతి ఇచ్చింది.

జోగులాంబ గద్వాల, నారాయణపేట, ములుగు, వరంగల్, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మలాజిగిరి జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తూ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. తద్వారా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో వైద్య కళాశాలలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో కేవలం 9 ఏండ్లలోనే 29 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన రాష్ట్రంగా తెలంగాణ అరుదైన ఘనతను దక్కించుకోబోతున్నది. దీన్ని తెలంగాణ సాధించిన మరో విప్లవంగా ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశరావు అభివర్ణించారు. కొత్తగా ఏర్పాటయ్యే 8 కాలేజీల్లో 100 చొప్పున ఎంబీబీఎస్ సీట్లతో వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతున్నది. దీంతో కొత్తగా మరో 800

- మిగతా 2వ పేజీలో

# పార్టీయే నా శ్వాస

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన అన్ని బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పార్టీకి అధ్యక్షుడిగా నియమిస్తూ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని శిరసావహిస్తానన్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. తొలిసారి ఎంపీ అయిన తనకు ప్రధాని మోదీ నాలుగేళ్లలో సహాయ మంత్రిగా, క్యాబినెట్ మంత్రిగా అవకాశమిచ్చారని తెలిపారు. “1980 నుంచి ఈ రోజు వరకు పార్టీకి సైనికుడిగా పనిచేశాను. పార్టీకి మించింది నాకు ఏదీ లేదు. జాతీయ నాయకత్వంతో, రాష్ట్ర నాయకత్వంతో అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తాం. వారితో చర్చించి వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే లక్ష్యంతో సాగుతాం”అని కిషన్‌రెడ్డి వివరించారు. కాగా, రాష్ట్ర పార్టీకి అధ్యక్షుడిగా నియమితుడైనందున కేంద్ర మంత్రి పదవికి కిషన్‌రెడ్డి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీ నిబంధనల ప్రకారం అసాధారణమైన, ప్రత్యేక పరిస్థితుల్లో మినహా రెండు పదవుల్లో కొనసాగడం బీజేపీలో సాధ్యం కాదు. మరికొద్ది రోజుల్లో కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్న నేపథ్యంలో.. ఆ సమయంలో మంత్రి పదవికి కిషన్‌రెడ్డి రాజీనామా చేయనున్నారు. మంత్రి పదవికి ఎప్పుడు రాజీనామా చేస్తున్నారని ఆయనను ప్రశ్నించగా, “చేయడం తప్పదు కదా. చేసినప్పుడు అందరికీ తెలుస్తుంది” అని బదులిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు, దక్షిణాదిలో బీజేపీ విస్తరణ తదితర అంశాలకు సంబంధించి ఈ నెల 9న హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల బీజేపీ నాయకులతో కేంద్ర నాయకత్వం సమావేశమవుతుందని తెలిపారు.

**అనారోగ్యంతో ఉన్నందునే..**

బుధవారం ఉదయం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశానికి కిషన్‌రెడ్డి హాజరు కాలేదు. అయితే తాను అనారోగ్యంగా ఉన్నానని, అందుకే సమావేశానికి వెళ్లలేదని, ఈ మేరకు ప్రధానికి లేఖ రాశానని చెప్పారు. అయితే రోజంతా తన అధికారిక నివాసానికే పరిమితమై తాను బాధ్యతలు నిర్వర్తిస్తున్న కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖలకు సంబంధించిన పలు పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేస్తూ సంతకాలు చేశారు. ప్రధాన మంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు పలు కీలక ఫైళ్లను క్లియర్ చేశారని అధికార వర్గాలు చెప్పాయి. అనంతరం తన నివాసానికి వచ్చిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సాల్‌తో కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాలతోపాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర పార్టీలో లుకలుకల నేపథ్యంలో వాటిని చక్కదిద్దడం, అసంతృప్త నేతల పట్ల ఏ వైఖరి ప్రదర్శించాలి వంటి అంశాలపై బన్సాల్ పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ నెల 8వ తేదీ తరువాత కిషన్‌రెడ్డి రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలను చేపడతారని పేర్కొన్నాయి.

# రాజగోపాల్‌రెడ్డికి కీలక పదవి

(మొదటి పేజీ తరువాయి)

అధికార బీఆర్ఎసతో హెూరాహెూ రీ పోరాడి జాతీయ స్థాయిలో రాజగోపాల్‌రెడ్డి చర్చకు నిలిచారు. స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. నాటి నుంచి నిన్నటి వరకు కమలం పార్టీలో ఆయనకు ఎలాంటి పదవి దక్కలేదు. పార్టీని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అంతా తానై నడిపిస్తున్న పరిస్థితి. కేసీఆర్‌పై యుద్ధం ప్రకటించి బీజేపీ పార్టీలో చేరారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో విచారణ ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయకపోవడంతో ఆయన పక్క చూపులు చూసే పరిస్థితి ఏర్పడింది. పార్టీ సీనియర్ నేత, హు జూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో కలిసి ఇటీవల ఢిల్లీ వెళ్లి, రాష్ట్రం విషయంలో ఢిల్లీ పెద్దల తీరు మారాలని, తమకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, బీఆర్ఎస్ అక్రమాలపై వేగంగా స్పందించాలని కోరారు. ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత అధిష్ఠానం నుం చి స్పందన లేకపోవడంతో క్రమంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మం త్రి జూపల్లి వంటి నేతలు రాజగోపాల్‌రెడ్డి ఇంటికి వెళ్లి చర్చలు ప్రారంభించి కాంగ్రెసలో కి ఆహ్వానించారు. గతంలో రాష్ట్రంలో ప్రత్యేక పార్టీ పెట్టాలనే ఆలోచనలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉండగా,అదే ఆలోచనతో రాజగోపాల్‌రెడ్డితో సైతం ఆయన కొంత కాలం చర్చ లు సాగించారు. ఈ పరిణామాలన్నింటినీ గమనించిన బీజేపీ అధిష్ఠానం దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈటల రాజేందర్‌ను బీజేపీ అధిష్ఠానం మంగళవారం ఖరారు చేసింది. ఈటలకు కీలక పదవి కట్టబెట్టి రాను న్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన బడా నేతలకు ఇవ్వనున్న ప్రాధాన్యాన్ని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు కలిసి నడిచిన ఈటల ఒక్కడికి కీలక పదవి దక్కడంతో రాజగోపాల్‌రెడ్డి కొంత మేర సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిణామం రెండో రోజే రాజగోపాల్‌రెడ్డిని జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.దీంతో కాంగ్రెస్ గూటికి చేరాలనే ఆలోచన నుంచి ఆయన కొంత విరామం తీసుకోవడం అనివార్యమైంది.

**ఉమ్మడి జిల్లా చరిత్రలో తొలిసారిగా**

బీజేపీ రాజకీయాల్లో పార్టీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి జిల్లాలో నేటి వరకు జాతీయ స్థాయిలో కీలక పదవి దక్కించుకున్న ఏకైక వ్యక్తిగా రాజగోపాల్‌రెడ్డి స్థానం సంపాదించుకున్నారు. పార్టీలో చేరి ఏడాది కూడా గడవకముందే కీలక స్థానంలో కూర్చున్నారు. తాజా అవకాశంతో బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో కోమటిరెడ్డి కీలకం కానున్నారు. రాష్ట్ర బీజేపీకి సంబంధించి ఏ నిర్ణయం తీసుకున్నా, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భాగస్వామ్యం అ నివార్యం.రాష్ట్ర అధ్యక్షుడి తదుపరి ప్రోటోకాల్ రాజగోపాల్‌రెడ్డికే దక్కనుంది. కోర్ కమిటీ, టికెట్ల ఖరారు, ఢిల్లీ నుంచి కీలక జాతీయ నాయకుల సందర్శన, సమీక్షల్లో ఇకనుంచి రాజగోపాల్ భాగస్వామి కానున్నారు. పార్టీలో చేరిన నాటి నుంచి ప్రోటోకాల్ లేకపోవడంతో ఆయన సుమారు 8 నెలలు వేచి చూడాల్సి వచ్చింది. నల్లు ఇంద్రసేనారెడ్డి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా పనిచేసినా ఆయన మలక్‌పేట, హైదరాబాద్ కేంద్రంగా పనిచేశారు. ఆయన స్వస్థలం తుంగతుర్తి కావడంతో జిల్లా వాసులకు చిర పరిచితులు.

# సమిష్టి కృషితో విద్యుత్తు విజయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎం ప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీఈజేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ ఎర్రగడ్డలోని టీఎస్ జెన్‌కో ఆడిటోరియంలో నిర్వహించిన విద్యుత్తు ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిగా సాధించింది విద్యుత్తు విజయమేనని, అది నేడు దేశానికే రోల్‌మోడల్‌గా మారిందని వివరించారు. ఈ విజయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఉద్యోగులు పడిన శ్రమ దాగి ఉన్నదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని విద్యుత్తు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. యావత్తు దేశంలోనే తలసరి విద్యుత్తు వినియోగంలో నెంబర్‌వన్‌గా నిలిచిన ఘనత తెలంగాణదేనని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, డిస్కం సీఎండీలు రఘుమారెడ్డి, గోపాల్‌రావును జేఏసీ ప్రతినిధులు సత్కరించారు. జేఏసీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్‌రావు, కో-చైర్మన్ శ్రీధర్, కో-కన్వీనర్ బీసీ రెడ్డి, వైస్ చైర్మన్ వజీర్, శ్యామ్‌సుందర్, తులసీ నాగరాణి, ఫైనాన్స్ సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ ప్రతినిధులు రాంజీ, సదానందం, నెహ్రూ, కలువల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మూడు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్, జూలై 5 (వాయిస్ టుడే):** రాష్ట్రంలో రాగల మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. నైరుతి ఆవర్తనం ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 1.5 నుంచి 7.6 కి.మీ ఎత్తు మధ్య కొనసాగుతూ ఎత్తుకు వెళ్లినకొద్దీ నైరుతి దిశ వైపునకు వంగి ఉందని వెల్లడించింది.

# మార్పులు.. సత్ఫలితం ఇస్తాయా?

(మొదటి పేజీ తరువాయి)

స్థితికి తీసుకొచ్చాయని, అధ్యక్షుడి మార్పు కూడా ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

**ఈటెల.. ఎలా:** మరోవైపు.. బండి సంజయ్‌కు వైరి వర్గంగా పేరు పొందిన ఈటెల రాజేందర్ ఎట్టకేలకు తన పంతం నెగ్గించుకున్నారు. ఈ క్రమంలో ఆయనకు కీలకమైన ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా అధిష్టానం నియమించింది. అయితే.. ఈ పదవితో ఆయన ఎన్నికల సమయంలో అన్ని వర్గాలను ఎలా సమన్వయం చేసుకుంటారు? అందరినీ సంతృప్తి పరిచే విధంగా ఎలా వ్యవహరించగలరు? అనే సందేహాలు తలెత్తున్నాయి. ముఖ్యంగా టికెట్ల కేటాయింపు విషయంలో ఎన్నికల నిర్వహణ కమిటీ పాత్ర కీలకంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే.. టికెట్ల కేటాయింపు సమయంలో పార్టీలో విభేదాలు రచ్చకెక్కుతాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

‘ఇప్పటికే ఈటెల అంటే పార్టీలో పొసగని పలువురు నేతలు ఆయనపై అసంతృప్తితో ఉన్నారు. అధిష్టానం ఆశీస్సులతో ఈటెల నెగ్గుకురాగలుగుతున్నారు. కానీ.. టికెట్ల కేటాయింపు సమయంలో అధిష్టానం ఆదేశాలను సైతం బేఖాతరు చేసి బహిరంగంగానే అసంతృప్తి గళం వినిపించేందుకు నాయకులు వెనుకాడరు. వారికి కావల్సిన టికెట్ రాకపోతే.. ఇన్నాళ్లు తాము పార్టీలో పడిన శ్రమ వృధా అనుకుని మరో పార్టీవైపు చూసినా ఆశ్చర్యపోనక్కర్లేదు’ అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**మొదలైన రెండు వర్గాల యుద్ధం:** పార్టీలో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్న గంటల వ్యవధిలోనే పార్టీలో ఈటెల, బండి సంజయ్ వర్గాల మధ్య యుద్ధం మొదలవడం గమనార్హం. ఈ రెండు వర్గాలకు చెందిన వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా దూషణల పర్వం ప్రారంభించారు. దీంతో



బీజేపీ పరువు బజారున పడే పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి పరిష్కారం.. బండి, ఈటెల కలిపి సంయుక్తంగా తమ శ్రేణులకు నచ్చజెప్పే విధంగా ప్రకటన చేయడమే అనే మాట కూడా వినిపిస్తుంది. అయితే.. ఎన్నో నెలలుగా ఎడమొహం, పెడమొహంగా ఉన్న ఈ ఇద్దరు నేతల నుంచి సంయుక్త ప్రకటన వస్తుందనుకోవడం కష్టమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**మోదీ సభ సక్సెస్ చేస్తారా:** మరోవైపు.. ప్రధాని మోదీ ఈ నెల 8న వరంగల్‌లో పర్యటించనున్నారు. పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు, పార్టీ బహిరంగ సభలోనూ ప్రసంగించనున్నారు. అయితే.. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఈ సభను సక్సెస్ చేసే విషయంలో అనుమానాలు తలెత్తుతున్నాయి. కొద్ది రోజుల క్రితం కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెలలు కలిసి వరంగల్ సభ సన్నాహాలను పర్యవేక్షించారు. ఆ సమయంలోనూ బండి, ఈటెల ఎవరి దారి వారిదే అన్న రీతిలో వ్యవహరించారు. దీంతో.. పార్టీలో వివాదాస్పదంగా మారిన తాజా మార్పుల నేపథ్యంలో మోదీ సభను సక్సెస్ చేసే విషయంలో ఎవరు బాధ్యతలు తీసుకుంటారు? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.

**ఇతర పార్టీల వైపు చూపు:** మరోవైపు.. పార్టీలోనే ఉంటూ.. అంతర్గత కలహాలతో విసుగు చెందిన నేతలు, తమకు ఇప్పటికీ ప్రాధాన్యం లభించలేదని ఆవేదనతో ఉన్న నేతలు ఇతర పార్టీల వైపు ముఖ్యంగా కాంగ్రెస్ గుమ్మం ఎక్కేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే రాజగోపాల్ రెడ్డితో పొంగులేటి సమావేశం అయ్యారనే వార్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణలు సైతం అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు నేపథ్యంలో వారు త్వరలో పార్టీ మారే సంకేతాలు కనిపిస్తున్నాయని విశ్లేషకుల అభిప్రాయం.

**బీఆర్ఎస్‌కు మేలు చేసేలా:** ఇదిలా ఉండగా.. బీజేపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం బీఆర్ఎస్‌కు మేలు చేసేలా, ఒక విధంగా బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండే విధంగానే ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు పార్టీల ఉమ్మడి ఎజెండా కాంగ్రెస్‌ను అణిచివేయడం. కానీ.. బీజేపీతో పోల్చితే కాంగ్రెస్ గత కొన్ని రోజులుగా తన గ్రాఫ్ పెంచుకుంటోంది. ఆ వేగాన్ని బీజేపీ అందుకోలేకపోతోంది. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందంతోనే కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారనే మాటలు కూడా వినిపిస్తున్నాయి. కిషన్ రెడ్డికి అన్ని పార్టీలతోనూ సానుకూల సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా హైదరాబాదీ నేతగా బీఆర్ఎస్ వర్గాల్లోనూ ఆయన పట్ల సానుకూలంగానే వ్యవహరిస్తుంటాయి. దీంతో.. ఆయనను అధ్యక్షుడిగా నియమిస్తే బీఆర్ఎస్ నుంచి కూడా స్థానికంగా తమకు అవసరమైన మద్దతు లభిస్తుందనే ఉద్దేశం కూడా బీజేపీ అధిష్టానం ఆలోచనగా కనిపిస్తోంది.

**మొత్తంగా చూస్తే.. పార్టీలో వర్గ పోరుకు ఫుల్‌స్టాప్ పెట్టేలా పార్టీ నిర్ణయం అని చెబుతున్నప్పటికీ.. ఇది ఎన్నో పరిణామాలకు దారి తీస్తుందని, బీజేపీ చేతులారా అవకాశాలను జార విడుచుకుంటోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.**

# పట్టణాభివృద్ధికి 1.21లక్షల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు.

**భవిష్యత్తులో నిరంతర నీటి సరఫరా**

పట్టణాల అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేశాం కాబట్టే కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మంత్రి కేటీఆర్ అన్నారు. అందుకే రాజకీయంగా విబేధాలున్నా రాష్ట్రానికి కేంద్రం అనేక అవార్డులు, ప్రశంసలు ఇవ్వక తప్పలేదని పేర్కొన్నారు. అయితే, పట్టణాల పురోగతికి చేయాల్సిన పనులు ఇంకా చాలా ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ప్రజారవాణాను మెరుగుపర్చడం, మెట్రో విస్తరణ, బస్సుల ఎలక్ట్రిఫికేషన్, పాత బస్తీకి మెట్రో కనెక్టివిటీ, భవిష్యత్తులో నిరంతర నీటిసరఫరా, నాలాల మరమ్మతు వంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉన్నదని వివరించారు. రోడ్ల నిర్మాణం కోసం రక్షణశాఖకు చెందిన ఒకటిన్నర ఎకరాల భూమి అవసరం కాగా, అనేకసార్లు అడిగినా కేంద్రం స్పందించలేదని మంత్రి కేటీఆర్ విమర్శించారు. మెట్రోరైళ్లలో ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నందున బోగీల సంఖ్య పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేసే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని తెలిపారు.

111 జీవో రద్దు కోసం బీఆర్ఎస్‌సహా అన్ని పార్టీలు గతంలో హామీలు ఇచ్చాయని, తాము ఇచ్చిన హామీ ప్రకారం జీవోను రద్దు చేశామని చెప్పారు. కొండపోచమ్మసాగర్ నుంచి జంట జలాశయాలను నింపే ప్రణాళికలు ఉన్నాయని, భవిష్యత్తులో ఈ జలాశయాలు కలుషితం కాకుండా ముందుగా మురుగునీటి శుద్ధికోసం ప్లాంట్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. నగరంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ఓఆర్ఆర్ రింగ్ మెయిన్ నిర్మిస్తున్నామని, ఇప్పటికే 40 కిలోమీటర్లకుపైగా పనులు పూర్తయ్యాయని చెప్పారు.

**వాస్తవ పెట్టుబడి రూ.1.34 లక్షల కోట్లు**

విద్యుత్తు శాఖకు సంబంధించి సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వృద్ధి, బస్తీ దవాఖానల (ఆరోగ్యశాఖ) ఏర్పాటు, రోడ్లు భవనాలు, విద్య, మాతాశిశు సంక్షేమం మొదలైన ఇతర శాఖల ద్వారా వచ్చిన పెట్టుబడిని కలుపుకొంటే పట్టణ ప్రాంతాల్లో 2014-23 మధ్యకాలంలో మరో రూ. 12,757 కోట్లు అదనంగా పెట్టుబడి పెట్టినట్టు కేటీఆర్ తెలిపారు. దీంతో పట్టణాల అభివృద్ధికి మొత్తంగా పెట్టిన పెట్టుబడి సుమారు రూ. 1,34,051.28 కోట్లకు చేరిందని పేర్కొన్నారు.

**మిస్సింగ్ లింక్‌రోడ్ల నిర్మాణం**

లింక్‌రోడ్ల అభివృద్ధి కోసం హెచ్ఆర్‌డీసీఎల్ పేరుతో మరో ముఖ్యమైన ఎస్‌పీవీని 2017లో ఏర్పాటుచేశారు. కనెక్టివిటీ/మొబిలిటీని మెరుగుపరచడం, ప్రయాణ దూరాలను తగ్గించడం, ట్రాఫిక్ కార్యకలాపాలు, రహదారి భద్రతను మెరుగుపరచడం, ఆర్థిక వృద్ధికి దోహద పడటం ఈ



ప్రాజెక్టు లక్ష్యం. ఇప్పటివరకు, 27.2 కిలోమీటర్ల పొడవున 25 మిస్సింగ్ లింక్ రోడ్ ప్రాజెక్టులు రూ.323.67 కోట్లతో పూర్తిచేయగా, మరో రూ.191.25 కోట్లతో 18 కిలోమీటర్లమేర 12 పనులు పురోగతిలో ఉన్నాయి.

**సీఆర్ఎంపీతో రోడ్లపై గుంతలు మాయం**

సీఆర్ఎంపీ ద్వారా హైదరాబాద్‌లోని 930 కిలోమీటర్ల ప్రధాన రహదారులను (3 లేదా అంతకంటే ఎకువ లేన్లు) గుర్తించి ప్రైవేట్ ఇన్‌ఫ్రా ఏజెన్సీలకు 5 సంవత్సరాలపాటు నిర్వహణ నిమిత్తం ఓపెన్ బిడ్ ప్రక్రియ ద్వారా అప్పగించారు. ఇప్పటివరకు, రూ.1,125.67 కోట్ల వ్యయంతో మొత్తం 810 కిలోమీటర్ల మేర రీ కార్పెటింగ్ పనులు పూర్తయ్యాయి. 2022-23 సంవత్సరంలో 186.32 కిలోమీటర్ల పొడవున రోడ్ల రీ-కార్పెట్ పనులు పూర్తిచేశారు. ఈ పథకాన్ని ముంబై కూడా అనుసరిస్తున్నది.

**ముంపు సమస్య నివారణ**

హైదరాబాద్, దాని పరిసరాల్లో వరదలను నివారించడానికి ప్రభుత్వం వ్యూహాత్మక నాలా అభివృద్ధి కార్యక్రమాన్ని (ఎస్ఎన్‌డీపీ) ప్రారంభించింది. అన్ని చెరువులకు స్లూయిస్‌లు, తూ ములను అమర్చుతున్నారు. జీహెచ్ఎంసీ, దాని పరిసర మున్సిపాలిటీల్లో ఫేజ్-1 కింద రూ. 985.45 కోట్లతో చేపట్టిన 35 పనుల్లో రూ. 747.45 కోట్లతో సుమారు 46 కిలోమీటర్ల పొడవున 24 పనులు పూర్తయ్యాయి. మరో ఐదు పనులు ఈ నెల 15 నాటికి పూర్తవుతాయి. ఆరు పనులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పటివరకు 37 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. ఎస్ఎన్‌డీపీ కారణంగా మొత్తం 150 కంటే ఎకువ కాలనీలు ముంపు సమస్య నుంచి బయటపడ్డాయి. పరిసర మున్సిపాలిటీల్లో రూ. 238 కోట్లతో చేపట్టిన 19 పనుల్లో 7 పనులు పూర్తయ్యాయి. మిగిలిన 12 పనులు పురోగతిలో ఉన్నాయి.

**వ్యర్థాలతో విద్యుత్తు**

వేస్ట్ టు ఎనర్జీ (డబ్ల్యూటీఈ)లో భాగంగా తెలంగాణలో ఇప్పటికే పీపీపీ విధానంలో జవహర్‌నగర్‌లో రిఫ్యూజ్ డిరైవ్డ్ ఫ్యూయల్ (ఆర్డీఎఫ్) ఆధారంగా 20 మెగావాట్ల ప్లాంట్ కొనసాగుతున్నది. మరో నాలుగు కొత్త ప్లాంట్లు నిర్మాణంలో ఉన్నాయి. జవహర్ నగర్‌లో అదనంగా రూ.261 కోట్లతో రెండు ఎంఎల్‌డీ సామర్థ్యం గల లీచెట్ ప్లాంట్లను ఏర్పాటుచేశారు. వ్యర్థాలతో ఏటా రూ.200 కోట్ల విలువైన ఎరువులను తయారు చేస్తున్నారు.

# కాంగ్రెస్‌లో బీసీ లొల్లి

(మొదటి పేజీ తరువాయి)

చిన్నారెడ్డి, కోదండరెడ్డి వంటి వారికి ప్రాధాన్యం ఇస్తూ బీసీ నేతలను పాతరేస్తున్నారన్న చర్చ పార్టీలో జోరుగా సాగుతున్నది. అధిష్ఠానం కూడా వారికే మద్దతునిస్తూ పార్టీని ఒకే కులం చేతుల్లో పెట్టే కుట్ర జరుగుతున్నదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే ఆ వర్గానికి చెందిన నేతల చేరికను ప్రోత్సహిస్తున్నారని చెబుతున్నారు. బలమైన నేపథ్యం కలిగిన బీసీ నేతలను పార్టీలో చేర్చుకునే విషయంలో కనీసం స్పందించడం లేదని పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు ఒకరిద్దరు బీసీ నేతలు కీలక స్థానాల్లో కనిపించేవారని, ఇప్పుడు వారి స్థానాలు కూడా మాయమయ్యే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**పని మాది.. పదవులు మీకా?:** పార్టీలో కొన్ని రోజులుగా ఒకే సామాజికవర్గం పోకడలు పెరిగిపోవడంతో బీసీ నేతలంతా తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు. ‘పని చేసేది మేము.. పదవులు మాత్రం మీకా’ అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమకు పార్టీలో సముచిత స్థానం కల్పించకుంటే సహాయ నిరాకరణ తప్పదని హెచ్చరి స్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు తగినన్ని సీట్లు ఇవ్వకుంటే తమ సత్తా ఏంటో చూపిస్తామని వార్నింగ్ ఇస్తున్నారు. ఇందు లో భాగంగానే పొన్నాల లక్ష్మయ్య నిరసన గళం విప్పినట్టు చర్చ జరుగుతున్నది. త్వరలోనే మరికొందరు సీనియర్ బీసీ నేతలు పొన్నాల బాటలో నడిచే అవకాశం ఉందని గాంధీభవ న్‌లో చర్చ జరుగుతున్నది.

# సర్పంచ్ నవ్య వర్సెస్ ఎమ్మెల్యే రాజయ్య ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచ్ నవ్య సంచలన ఆరోపణలు చేసింది. మాట విననందుకు తనపై రాజయ్య లైంగిక వేధింపులకు దిగుతున్నారని నవ్య పేర్కొంది. తనకు ఎమ్మెల్యే కాల్ చేసి బయటకు రమ్మంటున్నారని.. నీ మీద కోరికతోనే పార్టీ టికెట్ ఇచ్చానని వేధిస్తున్నాడని నవ్య ఆరోపించారు. మరోవైపు నవ్య తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే రాజయ్య ఖండించారు.

# సుప్రీం న్యాయమూర్తిగా ఉజ్జల్ భుయాన్

(మొదటి పేజీ తరువాయి)

31 మంది ఉన్నారు. ఖాళీల భర్తీ చర్యల్లో భాగంగా ఇద్దరు హైకోర్టు సీజేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి లభించనున్నది. ఈ సిఫారసులకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే వీరిద్దరూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కానున్నారు. ఇదే జరిగితే తెలంగాణ హైకోర్టు తాతాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ పీ నవీన్‌రావు బాధ్యతలు స్వీకరించే అవకాశాలు ఉంటాయి.

# తెలంగాణలో వైద్యవిద్యలో విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి.

**సీఎం కేసీఆర్ ఉక్కు సంకల్పం:** నాడు తెలంగాణలో ఏ ప్రాంతంవారికి పెద్ద రోగం వచ్చినా హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, నిమ్స్ దవాఖానలే దిక్కు. వందల కిలోమీటర్ల దూరం, గంటల సేపు సమయం ప్రయాణించాల్సిన దుస్థితి. దీంతో సకాలంలో వైద్య సదుపాయాలు అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఉండేది. అప్పట్లో పేదలకు ఎంబీబీఎస్ చదువు కలగా మిగిలిపోయింది. ఉద్యమ సమయంలో ఈ పరిస్థితులను చూసి చలించిపోయిన సీఎం కేసీఆర్.. తెలంగాణ ఏర్పాటు తర్వాత పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలను అందించడంతో పాటు, వైద్య విద్యను చేరువ చేయాలని సంకల్పించారు.

**9 ఏండ్లలోనే 29 కాలేజీలు:** తెలంగాణ ఏర్పడేనాటికి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 మాత్రమే. వాటిలో ఉస్మానియా (1946), గాంధీ (1954) మెడికల్ కాలేజీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి ముందు నుంచే ఉన్నాయి. 2014లో స్వరాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్.. మెడికల్ కాలేజీల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. తొలుత మహబూ బ్‌నగర్, సిద్దిపేట, నల్లగొండ, సూర్యాపేటలో మెడికల్ కాలేజీ లు ఏర్పాటుచేశారు. రెండో విడతలో ఏర్పాటైన 8 మెడికల్ కాలేజీల్లో నిరుడు తరగతులు మొదలయ్యాయి. ఈ ఏడాది మరో 9 మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. మిగిలిన 8 జిల్లాలకు బుధవారం మెడికల్ కాలేజీలను మంజూరు చేశారు. ఇవి వచ్చే ఏడాది ఇవి అందుబాటులోకి రానున్నాయి. దీంతో అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీల ఏర్పాటు ప్రక్రియ పూర్తవుతుంది. తద్వారా రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 34కు పెరుగుతుంది.

**తెలంగాణలో మెడికల్ కాలేజీల ఏర్పాటు ఇలా..**

**స్వరాష్ట్ర ఏర్పాటుకు ముందు:** 5 గాంధీ (1954), ఉస్మా నియా (1946), కాకతీయ మెడికల్ కాలేజీ (1959), రిమ్స్ ఆదిలాబాద్ (2008), నిజామాబాద్ మెడికల్ కాలేజ్ (2013).

**తెలంగాణ ఏర్పాటు తర్వాత: 29**

2016-17లో మహబూబ్‌నగర్, సిద్దిపేట. 2018-19లో నల్లగొండ, సూర్యాపేట. 2022-23లో మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి. 2023-24లో కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయంశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగామ. 2024-25లో (తాజాగా మంజూరుచేసినవి) జోగులాంబ గద్వాల, నారాయణపేట, ములుగు, వరంగల్, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మలాజిగిరి.

# విద్యావ్యవస్థలో అగ్రభాగాన నిలపండి

**విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి**

**పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 960 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థి విద్యార్థులకు ఘన సన్మానం**

**పండగల తరలివచ్చిన విద్యార్థిని, విద్యార్థులు**




**పటాన్ చెరు, వాయిస్ టుడే న్యూస్:** విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఫలితాలు అత్యంత కీలకమని, బంగారు భవితకు బాటలు వేసుకునేందుకు ఈ ఫలితాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో పటాన్చెరు నియోజకవర్గ అద్భుత ఫలితాలు సాధిస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 960 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్య, వైద్యం ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశాలని అన్నారు. ఇందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విద్యారంగం, వైద్యరంగం బలోపేతానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యున్నత ప్రమాణాలతో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి ప్రభుత్వ విద్యార్థిపై ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందని తెలిపారు. పటాన్చెరులో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గత సంవత్సరం సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందించడంతోపాటు, జిల్లాలోని మొట్టమొదటిసారిగా పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని గుర్తు చేశారు. వీటితోపాటు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతుల సైతం నిర్వహించామని తెలిపారు. పటాన్చెరులో చేపట్టిన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను ఈ విద్యా సంవత్సరం నుండి అందిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ విద్యార్థినీ విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. నియోజకవర్గస్థాయిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తమ పిల్లలను సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డీఎస్పీ భీమ్ రెడ్డి, ఎంపీపీలు ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్, యాదవ్ పుష్ప నగేష్, మున్సిపల్ చైర్మన్లు రోజా బాల్రెడ్డి, లలితా సోమిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కీర్బీ పరిశ్రమ కార్మిక సంఘం ఎన్నికలలో సిఐటియు చుక్కా రాములు విజయం

**విజయోత్సవ ర్యాలీలో చుక్కారాములు**



**పటాన్ చెరు, వాయిస్ టుడే న్యూస్:** కిర్బీ పరిశ్రమలో బుధవారం జరిగిన కార్యక్రమ సంఘం యూనియన్ ఎన్నికలలో సిఐటియు ఘనవిజయం సాధించింది. సిఐటియు అభ్యర్థి చుక్కా రాములు తన ప్రత్యర్థి బీఆర్టీయు అభ్యర్థి మాజీ మంత్రి పెద్దిరెడ్డి పై 46 ఓట్ల తేడాతో విజయం సాధించారు మొత్తం 600 ఓట్లు పోలవగా చుక్కా రాములకి 323 ఓట్ల రాగా, పెద్దిరెడ్డికి 277 వచ్చాయి.చుక్కారాములు విజయాన్ని పురస్కరించుకొని కార్మికులు భారీ స్థాయిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ కార్మిక పక్షపాతిగా సిఐటియు అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని, అందుకే కార్మికులు ఎప్పుడు సిఐటియును ఆదరిస్తారని తెలిపారు. తనపై నమ్మకంతో తనకు ఇంతటి విజయాన్ని చేకూర్చిన కార్మికులందరి కుటుంబ సభ్యునిగా కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తానన్నాని తెలిపారు. టీ ర్యాలీలో సిఐటియు రాష్ట్ర కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నాయకులు మల్లికార్జున్, రాజయ్య, పాండురంగారెడ్డి, కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని పటాన్చెరువు నుంచి పాదయాత్ర

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**

పటాన్చెరువు నియోజకవర్గం నుండి 30 మంది ఎన్ఎంఆర్ యువసేన సభ్యులతో అలిపిరి నుంచి కాలినడక ఏడుకొండలు ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా కీలకంగా మారాలని కోరుతూ తిరుమలేశుని కోరినట్లు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. కేసీఆర్ లాంటి విజన్ ఉన్న నాయకుడు ఉద్యమనేత దేశరాజకీయాలకు అవసరం అని ఆయన తెలిపారు. ఆ ఏడుకొండలస్వామి కేసీఆర్ సార్ ను రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేయడమే కాకుండా దేశరాజకీయాలను శాసించే నేతగా మార్చేలా ఆ స్వామిని మొక్కుకున్నట్లు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి కూడా నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్లో చేరుతున్నారని దీనితో బీఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా బలోపేతం కానుందని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ పరిస్థితిలో దేశరాజకీయాలకు కేసీఆర్ వంటినేత అవసరమన్నారు. భవిష్యత్తులో దేశరాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయని ఆయన తెలిపారు. అనుకున్న విధంగా కేసిఆర్ భారీ మెజారిటీతో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే పటాన్చెరువు నుండి పాదయాత్రగా తిరుమల వస్తానని ఆయన మొక్కుకున్నారు, కేసిఆర్ వెంటే ఉండి బీఆర్ఎస్ కు ఎనలేని సేవచేయదలిచానని ఆయన తెలిపారు.

## కేతావత్ సుభాష్ నాయక్ జన్మదిన వేడుకలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి

పిర్జాదిగూడ, జులై 5 (వాయిస్ టుడే ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అధికారానికి, వైభవాలకు రెడ్లు, రావులా?



**విద్యా నగర్, జూలై 5బీ (వాయిస్ టూ డే):** ఆపద సమయంలో వెట్టిచాకిరికి, త్యాగాలకు బీసీలు ఫలం సమయంలో అధికారానికి, వైభవాలకు రెడ్లు, రావులా? ఈ మోసాలు ఎంతకాలం అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ప్రశ్నించారు. రాబోయే రాష్ట్ర ప్రభుత్వం, టిఆర్ఎస్, బిజెపి సంకౌర్ణాన్ని అంచనావేసి, అందుకు ప్రతిబంధకమౌతున్న బండి సంజయ్ను తప్పించి మరోసారి రెడ్డి, రావుల ప్రభుత్వాకై ప్రయత్నాలను ఆయన నిశితంగా విమర్శించారు. దేశంలో గతంలో ఎన్నడూ లేని రికార్డు స్థాయిలో లక్ష కోట్ల ప్రజాధనం టిఆర్ఎస్ అవినీతి దాహానికి బలవుతుంటే, ఇందుకు అడుగడుగునా సాక్షాధారాలు బహిరంగమవుతున్న, ఇది స్వయంగా కేంద్ర ప్రభుత్వాదినేతలే సాక్షాధారాలు రోజుల తరబడి చెబుతున్నా, ఆ అవినీతిని అంతమొందించాల్సిన ప్రధాన బాధ్యత ఉన్నా, ఈ రోజు వరకు కేసీఆర్ కుటుంబం అవినీతికె ఏమాత్రం చర్యలు తీసుకోకుండా కేవలం తన రాజకీయ లాభానికి బ్లాక్ మెయిల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నియంత్రించడానికే వాడుకొనే బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. బండి సంజయ్, ఈటల రాజేందర్ల కృత్రిమ యుద్ధ వాతావరణ సృష్టించి, పరస్పర కోట్లాటగా సృష్టించి, పరిష్కారించే ఏ ప్రయత్నం చేయకుండా బండిని బలి చేసి ఆనేరాన్ని ఈటలపై మోపే చాణుక్య నీతి, స్థానిక బిజెపి మేదస్థులది మాత్రం కాదని అనుమానం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ బీసీలపై ఈ మోసాలు కొత్త కాదని గతంలో ఆలే నరేందర్, బండారు దత్తాత్రేయ, వన్నెల శ్రీరాములు, బంగారు లక్ష్మణ్ ఈ అనిచివేత వాడుకొని వదిలేసే పద్ధతులు ఉన్నాయని గుర్తు చేశారు. పార్టీని తయారు చేసి 0 నుండి 21-22 పెంచిన ఈ నాయకులను వాడుకొని వెంకయ్యానాయుడు, విద్యాసాగర్ రావు, కిషన్ రెడ్డిలో సమయానుకూలంగా తాము మాత్రమే కీలక పదవులు పొందడాని ఆయన గుర్తు చేశారు. నిబద్ధత బీసీలకు ఆప్పగించి, పైరావీలకు అమ్ముకోవడానికి మాత్రమే ఈ రెడ్డి, రావులు సొంతం చేసుకోవడం దుర్మార్గమని తెలిపారు. బిజెపి ఈ రెడ్డి, రావులు సర్వ కాలాలందు అధికార పార్టీతో కుమ్మక్కైన వారేనని ఆయన తెలిపారు. కిషన్ రెడ్డి రాకను, బండి సంజయ్ పోకను కేసీఆర్ పరివాహం, వార్తహం విపరీతంగా ఎంజాయ్ చేయడంతో స్పష్టమైన కుట్ర కోణం ఉందని ఆయన తెలిపారు. బండిని బలి చేసి దాని ప్రతిస్పందన చూసి మాత్రమే ఆయనపై తదుపరి చర్యలకు ఆలోచించే వైఖరిని తూర్పుర పెట్టారు. ఈటలకు ఇచ్చింది ఒక పదవేనా అని ఆయన ప్రశ్నించారు. గత కొన్ని నెలలుగా ఆయన పదవికే పాకులాడుతున్నాడని, పదేపదే ఢిల్లీకి పంపించి, పిలిపించి ఆయన వ్యక్తిత్వాన్ని హరించి ప్రజా ప్రత్యామ్నాయ నాయకుడిగా స్థాయి నుండి ఒక జోకరుగా తయారు చేసే కుట్రను ఖండించారు.
ఈ సమావేశంలో పి. సుధాకర్, నరసింహ గౌడ్, పోతులారం గుజ్జ కృష్ణ , వేముల రామ కృష్ణ, హేమంత్ తదితరులు పోల్గొన్నారు.

## బండి సంజయ్ని తొలగించి కాపు, మున్నూరు కాపులకు అవమాపరచడమే!

**మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్**




**కూకట్ పల్లిబీ జులై 5(వాయిస్ టుడే):** హైదరాబాద్ నగరానికే పరిమితమైన బిజెపి పార్టీని తెలంగాణలోని మండల, గ్రామస్థాయి వరకు పటిష్టం చేసిన బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి ఒక సామాజిక వర్గం వారి మెప్పుకోసం, మరికొందరు కోవర్టుల ఒత్తిడికి లొంగి తొలగించడం వల్ల రాష్ట్రంలో అత్యధిక జనాభా గల కాపు, మున్నూరు కాపుల సామాజిక వర్గాన్ని అవమ్మారచడమేనని మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి, అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు పుంజాల దత్తమూర్తి, ప్రధాన కార్యదర్శి కట్టెల సుభాష్ లు పేర్కొన్నారు. జీహెచ్ఎంసి ఎన్నికలలో 48మంది కార్పొరేటర్లను గెలిపించి, మజ్లిస్ పార్టీకి అడ్డా పాతబస్తిలో పర్యటించాలంటే మంత్రులు సైతం వెనకాడే పరిస్థితుల్లో, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం నుండి వేలాదిమందితో ఊరేగింపు తీసిన ఘనత బండి సంజయ్ కే దక్కుతుందన్నారు అలాంటి నాయకున్ని తొలగించి బీజేపీ అధిష్టానం బడుగు, బలహీన వర్గాలైన మున్నూరు కాపులకు బీజేపీ దూరమనే సంకేతాన్ని ఇచ్చిందని విచారాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణలోని అన్ని పార్టీలు మజ్లిస్ అధినేత ఓవైసీకి భయపడితే, ఓవైసీ మాత్రం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వెనుక మున్నూరుకాపు సామాజిక వర్గం ఉందనే భయపడిన విషయాన్ని బిజెపి అధిష్టానం విస్మరించిందాని వారు వాపోయారు. గత రెండు సంవత్సరాలు ఇల్లు, వాకిలి వదిలి భార్యా పిల్లలకు దూరంగా తెలంగాణలో బీజేపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా భావించి అక్రమ కేసులు, అరెస్టులకు సైతం భయపడకుండా, ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఐదుసార్లు ప్రజా సంగ్రామ యాత్రను విజయవంతంగా నిర్వహించి, తెలంగాణ పల్లెల్లి బీజేపీని బలోపేతం చేయడమే కాకుండా పార్టీ ఎన్నికల గుర్తు కమలం గురించి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమ పథకాలను పల్లె ప్రజల మదిలో నింపిన బండి సంజయ్ ని అధ్యక్ష పదవి నుండి తొలగించడం వెనుకబడిన తరగతులు, బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా మున్నూరు కాపులకు ఘోర అవమానమని వారు ఆవేదను వ్యక్తంచేశారు. ఇకనైనా బీజేపీ అధిష్టానం వెంటనే బండి సంజయ్ ని తిరిగి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా నియమించి, సీఎం అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేంటే రానున్న ఎన్నికల్లో కాపులు, మున్నూరు కాపులు ఓటు అనే ఆయుధం ద్వారా కాపులను, మున్నూరుకాపులను విస్మరించిన రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి హెచ్చరించింది.

## సిసి రోడ్లు,అండర్ గ్రాండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**చామకూర మల్లారెడ్డి కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి**

**మేడిపల్లి, జులై 5 (వాయిస్ టుడే):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు 60 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి (సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్) పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**బాలానగర్: జులై 5(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ లోని పూల్ బాగ్ కాలనీలో రూ.1 కోటి 20 లక్షల వ్యయంతో డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం పనులను బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఈ కాలనీవాసులు దశాబ్దాల కాలంగా డ్రైనేజీ సమస్య ఎదుర్కొంటున్నారని, ఎంతోమంది ఉద్దండులు కేంద్ర మంత్రులుగా పని చేసినా ఈ సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత దశాబ్దాలుగా కానీ పనులు ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే దిల్ కుష్ నగర్ లో రోడ్ల నిర్మాణం, ఇందిరానగర్ వాసులకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, అదేవిధంగా నిత్యం ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్న ప్రజలకు బాలానగర్ ఫ్లైఓవర్ ద్వారా పరిష్కారం చూపించామ న్నారు. కేవలం పదేళ్ల కాలంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను చేసి చూపించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. నేడు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోతల ద్వారా బీడు భూములను పంట భూములుగా మార్చుకోవడమే కాకుండా హైదరాబాద్ మహా నగరానికి ఆ నీటిని తరలించి రాష్ట్ర ప్రభుత్వం తాగునీటి సౌకర్యం కల్పిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోసి బీడు భూములను పంట భూములుగా మార్చుకోవడమే కాకుండా హైదరాబాద్ మహానగరానికి ఆ నీటిని తరలిస్తున్నారని, ఒకప్పుడు హైదరాబాద్ మహానగరంలో విపరీతమైన నీటి సమస్య ఉండేదని నేడు ఆ సమస్యకు పరిష్కారం చూపిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఈ విధంగా జరుగుతున్న అభివృద్ధి కళ్ళ ముందు కనబడుతుందని ప్రజలు ఆశీర్వదించి తిరిగి బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈఈ, డీజీఎం, సెక్షన్ మేనేజర్, జీహెచ్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సభాపతి రెడ్డి కూడా మందడి సుధాకర్ రెడ్డి, పంజా రాంచందర్, ఎన్.వి. రత్నం, దేవులపల్లి కృష్ణమూర్తి, నాగేందర్ గౌడ్, మహిళలు, మరియు స్థానిక కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**రూ.1కోటి 75 లక్షల వ్యయంతో పైపులైన్ పనులకు శంకుస్థాపన**



**కూకట్ పల్లిబీ జులై 5(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి డివిజన్ లో రూ.1కోటి 75 లక్షల వ్యయంతో సివరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశామని, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలుకు సంబంధించి ఎక్కడా రాజీ పడకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిధులు కేటాయిస్తూ హైదరాబాద్ మహా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే భవిష్యత్తు తరాలకు ఇబ్బందులేకుండా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణాలు, 24 గంటల విద్యుత్ అందించడమే కాకుండా మంచినీరు, రోడ్లు, పార్కులు, క్రీడా మైదానాల వంటి సకల సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. నేడు హైదరాబాద్ నగరం శాంతి భద్రతల విషయంలో కానీ, జీవించడానికి నిరుపేదల నుండి కోటీశ్వరుల వరకు అనువైన నగరంగా కీర్తించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్ లో ఇంటింటికి బిజెపి భరోసా యాత్రకు ప్రజల అనూహ్య స్పందన

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లిబీ జులై 5(వాయిస్ టుడే):** ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర బుధవారం 36'వ రోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక కార్యకర్తలు మరియు బిజెపి కుటుంబ సభ్యులతో కలిసి బాలానగర్ లోని రాజు కాలనీ గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభించి సి.బి.ఆర్ కాలనీ వైపుగా వెళ్లి పోలింగ్ బూత్ నంబర్ 38, 39 పోలింగ్ బూత్ లలో గడపగడపకు నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సేవా సుపరిపాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోగా చాలావరకు స్థానిక ప్రజలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మెయింటెనెన్స్ సరిగ్గా లేక వర్షాకాలం దృష్ట్యా వర్షపు నీరు రోడ్డుపైన వచ్చే వర్షపు నీరు అంతా మాన్ హెూళ్ళ లోకి వెళ్లి వరదలాగా పారుతుందని, అంతేకాకుండా ఆషాడ మాసంలో అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా బస్తీల్లోని ఆలయాలను పరిశుభ్రతపరచి అభివృద్ధి చేయాలని, అదేవిధంగా జిహెచ్ఎంసి వారు సహకరించాలని స్థానిక ప్రజలు వడ్డేపల్లి రాజేశ్వరరావుకు తెలియజేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్షణ పల్లి సూర్యారావు బాలానగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి సురేందర్ రెడ్డి , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్తూరు రమేష్, మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ కల్పన, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మధు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఏ.లక్ష్మణ్ , డి.వెంకట శేనారెడ్డి , మహిళా మోర్చా అధ్యక్షురాలు శివరంజని, ఓబీసీ మోర్చ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎడ్ల అనిల్ కుమార్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు కోట్ల నాయక్, బీజేవైఎం నాయకులు పద్మారావు, సీనియర్ నాయకులు యంజాల పద్మయ్య, అశోక్, ఇంద్రసేన, బీజేవైఎం సమంత్ గౌడ్, సందీప్ డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఖాబ్రాస్తాన్ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వరిగంటి కుమార్ గౌడ్

బీబీనగర్ (వాయిస్ టుడే 05:జులై ) భువనగిరి శాసన సభ్యుడు శేఖర్ రెడ్డి మరియు MPP ఎరుకల సుధాకర్ గౌడ్ ఆదేశాల మేరకు బీబీనగర్ మండల్ జియాపల్లి గ్రామం లో ఖాబ్రాస్తాన్ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వరిగంటి కుమార్ గౌడ్ గ్రామ పంచాయతి కార్యదర్శి నజీర్ మరియు కో -అప్షన్ మెంబర్ మన్నే రాజేశ్వర్ గ్రామ శాఖ అధ్యక్షులు మహ్మద్ యూసుఫ్ గ్రామస్తులు ఉస్మాన్, రీయాజ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను సందర్శించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా జులై 05:(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదామును బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు పనిచేస్తున్న తీరును పరిశీలించారు. ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ యంత్రాలు పనిచేస్తున్న తీరును ఇంజనీర్లు వివరించారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, ఎన్నికల పరిశీలకుడు సాయి భుజంగరావు, అధికారులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..

కామారెడ్డి జిల్లా:జులై 05(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో షబ్బీర్ అలీ ఆహ్వానం మేరకు ముదాం గల్లికి చెందిన 25 కుటుంబాలు దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి కాసుల బాలరాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొనె శ్రీను కౌన్సిలర్ శివ కృష్ణమూర్తి, బీబీపేట్ మండల అధ్యక్షులు సుతారి రమేష్, సీనియర్ నాయకులు పంపరి లక్ష్మణ్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సందీప్, పట్టణ అధ్యక్షులు గుడుగుల శ్రీను, చందు, రాజశేఖర్ సల్మాన్, జమీల్, శంకర్, హెూసన్నా తతిదరులు పాల్గొన్నారు.ం



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్**

కామారెడ్డి జిల్లా: జులై 05(వాయిస్ టుడే ప్రతినిధి) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కార్యాలయం ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అదేవిధంగా 9 సంవత్సరాలు గడిచిపోతున్న నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ మరియు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ , స్థలమున్న నిరుపేదల కుటుంభాలకు ఐదు లక్షల రూపాయల ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు లోను ప్రభుత్వం ఇవ్వాలని అదేవిధంగా ఆసరా వితంతు ఒంటరి మహిళ పింఛన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ గ్యాస్ ధరలను నిత్యావసర ధరలు అదేవిధంగా రైతులు సాగు చేసుకుంటున్న నిరుపేదలకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తప్పు పడ్డ పాస్ పుస్తకాలను సరి చేసి ఇవ్వాలని అలాగే పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టా లు ఇవ్వాలని నిరుపేదలకు ఎస్సీ, ఎస్టీ బిసి లకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని అర్హులైన ప్రతి పేదలకు 200 గజాల ఖాళీ స్థలం ఇవ్వాలని సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ జిల్లా సహాయ కార్యదర్శి పి బాల రాజ్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే జిల్లావ్యాప్తంగా, మండలాల ఆఫీసులో ముందు ఆమరణ దీక్షలకు కొనసాగిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి .ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు రామారెడ్డి మండల కార్యదర్శి .ఎల్ శ్యామల నాయకులు పుష్పలత ,మనమ్మ ,సావిత్రి భారతి ,సత్తవ్వ ,వాణి రాజమణి, గంగారం ,కల్పన మల్లయ్య ,లక్ష్మీపతి ,రాజేందర్ 150 సిపిఐ కార్యకర్తలు ధర్నా లో పాల్గొన్నారు అనంతరం ఎమ్మార్వో ఆనంద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కిషన్ రెడ్డికి శుభాకాంక్షలు

### ప్రెస్ మీట్ లో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల లక్ష్మారెడ్డి....



కామారెడ్డి జిల్లా జులై 05(వాయిస్ టుడే ప్రతినిధి) బాణాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భారతీయ జనతా పార్టీ కిషన్ రెడ్డి ని అధ్యక్షులుగా,ఈటెల రాజేందర్ ని ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ గా నియమించడం జరిగింది. ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ బిడ్డలను బీజేపీ అధిష్టానం గుర్తించి సముచిత స్థానం కల్పించింది అని అన్నారు. కిషన్ రెడ్డి అధ్యక్షతన 2023 ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ మెజారిటీతో తెలంగాణా లో అధికారంలోకి రావడం తథ్యం అని అన్నారు. మాజీ అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో %+ఎవీజ% , దుబ్బాక,హుజురాబాద్ ఎన్నికల్లో జయభేరి మోగించింది అని గుర్తు చేసుకున్నారు. బీజేపీ పార్టీలో క్రమశిక్షణ తో పని చేసే ప్రతీ కార్యకర్త కు పదవులు ఇవ్వడం కొత్తేమి కాదు అని మరోసారి రుజువైంది అని అన్నారు. బీజేపీ పార్టీ ఇతర పార్టీల మాదిరి కుటుంబ పార్టీ కాదు ఇక్కడ పదువులు చేపట్టేది కింది స్థాయి కార్యకర్తలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ లింగరావు గారు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహారరాజుల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రావు , తాడ్వాయి మండల అధ్యక్షులు వెంకట్రావు , లింగంపెట్ మండల అధ్యక్షులు దత్తు రాం , జిల్లా కార్యవర్గ సభ్యులు హెూటల్ శ్రీను, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి, తాడ్వాయి మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి , లింగంపెట్ మండల ప్రధాన కార్యదర్శి రాం చందర్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు నారా గౌడ్ , గంగాధర్ రావు , ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గౌడ విద్యార్థినీ విద్యార్థులు భారీగా తరలి రావాలి

కామారెడ్డి జిల్లా: జులై 05(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 9న ఆదివారం గౌడ జాతి విద్యార్థినీ విద్యార్థులకు జరిగే ప్రతిభ పురస్కారాల అవార్డు ఫంక్షన్ కు భారీ ఎత్తున గౌడ జాతి విద్యార్థిని విద్యార్థులు తరలిరావాలని జై గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బుంబోతుల లింగా గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల మురళి గౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని విజయదుర్గా రెస్టారెంట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన గౌడ విద్యార్థిని విద్యార్థులు మరియు ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయి 20వ ర్యాంకు లోపు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ పేర్లను 9440760879, 9492874011, 9177842777, 7981421185, 9640007129 నంబర్లకు తమ వివరాలను పంపించి నమోదు చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమానికి జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు వట్టికూడి రామారావు గౌడ్ మరియు ఉద్యమ సంఘాల నేత చక్రవర్తి గౌడ్ జై గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్ లు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘం జిల్లా ముఖ్య నాయకులు బండారి సాయిరాం గౌడ్, రవికుమార్ గౌడ్ ,ముగ్గల్ల రామా గౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్ , బొంబోతుల నరేష్ గౌడ్ ,కర్రోల్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ం



## హౌసింగ్ బోర్డ్ కాలనీలో మున్సిపల్ స్థలం ఆక్రమణలు తొలగింపు

కామారెడ్డి జిల్లా: జులై 05 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏడో వార్డు ప్రాంతంలో గల భవిత స్కూల్ రోడ్డు వద్ద కొంతమంది మున్సిపల్ స్థలంను కబ్జా చేయడానికి ప్రయత్నించారు. సమాచారం తెలుసుకుని స్థానికులు మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అధికారులు ,పోలీస్ సిబ్బంది వెంటనే ఆక్రమణకు గురైన స్థలానికి చేరుకొని ఆక్రమణలను తొలగించారు. ఇకనుంచి ఎవరైనా కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటారని మున్సిపల్ కమిషనర్ దేవేందర్ హెచ్చరించారు.




## కార్మికుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, జులై 5(వాయిస్ టుడే): సుదీర్ఘ కాలంగా పరిష్కారం కానీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 6 నుంచి సమ్మెలోకి పోతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. స్థానిక మినిస్టేడియంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, కో కన్వీనర్ ముడుగం రాజలింగు లు మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసేవరకు సమ్మె అగదన్నారు. కార్మికులకు అనుసరిస్తున్న మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని పనిభారం మోపి పనిచేయలేక తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్లతో సమ్మె కొనసాగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో 6 వ తేదీన సమ్మె మొదలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పులి మల్లేష్, మండల నాయకులు సత్తయ్య, అంజయ్య, గణపతి, రాజేందర్, మల్లయ్య, రమేష్ తోపాటు పలువురు ఉన్నారు




## ఈనెల 20న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

కామారెడ్డి జిల్లా: జులై 05(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నేషనల్ డివార్మింగ్ డే పై టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడారు. 01 నుంచి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికి నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. ఈనెల 19 గ్రామాల్లో అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించాలని చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, అన్ని శాఖల అధికారులు నులిపురుగుల నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. నులి పురుగు మాత్రలు వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు మెప్మా, ఐకెపి అధికారులు నులిపురుగుల నివారణ పై అవగాహన చేయించాలని తెలిపారు. మిగిలిపోయిన పిల్లలకు ఈనెల 27న నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల ప్యాకెట్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్, అనిల్ కుమార్, వెంకటేశ్వర్ గౌడ్, నాగేందర్ , ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, రోటరీ క్లబ్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌పై చర్యలు తీసుకోవాలి: చైర్ పర్సన్ పావని మల్లికార్జున్



మక్తల్ జులై 05 (వాయిస్ టుడే) మక్తల్ మున్సిపాలిటీలో కంప్యూటర్ కొనుగోలు విషయంలో కమీషనర్ మల్లికార్జున్ అక్రమాలకు పాల్పడ్డారు. హక హెచ్ ఏ సి ఏ అనే ఒక ఏజెన్సీని అడ్డుపెట్టుకొని 25వేల రూపాయల అసెంబుల్ కంప్యూటర్ ని కొనుగోలు చేసి 26/6/2023 నాడు 96 వేల రూపాయల చెక్కును డ్రా చేయడం జరిగింది. ఈ కంప్యూటర్ కొనుగోలుకు సంబంధించిన ఫైలు అకౌంటెంట్ పెండింగ్లో ఉంచితే , దొంగ ఫైలు తయారుచేసి అకౌంటెంట్ సర్టిఫై చేయకుండా డబ్బులు డ్రా చేయడం జరిగింది.ఈ హాకా అనే ఏజెన్సీ ద్వారా కొనుగోలు చేస్తే బయట మార్కెట్ రేటు కంటే తక్కువగా ఉంటుందని రేఫర్ చేయడం జరుగుతుంది. దీనిని కమిషనర్ హెచ్ ఏ సి ఏ బ్రోకర్లను అడ్డుపెట్టుకొని 25 వేల రూపాయల కంప్యూటర్ పేరు చెప్పి 96 వేల రూపాయలు డ్రా చేయడం జరిగింది. అలాగే ఈ హాకా నుండి పారిశుద్ధ కార్మికులకు సంబంధించి రేడియం జాకెట్లు పేరు చెప్పి ఒక లక్షా నాలుగు వేల రూపాయలను ఈ హాఖ ఏజెన్సీ బ్రోకర్లను నియమించుకుని డ్రా చేయడం జరిగింది. గతంలో ఇదే హాక బ్రోకర్లను నియమించుకొని బ్లీచింగ్ పౌడర్, లైమ్ పౌడర్ పేరు చెప్పి 3,31,03౪00, తేదీ 9/12/2022, 2,72,44౭00 తేదీ 24/2/23 నాడు డబ్బులు డ్రా చేయడం జరిగింది. రెండు నెలల వ్యవధి లో బ్లీచింగ్, లైమ్ పౌడర్ పేరు చెప్పి ఆరు లక్షల డ్రా చేయడంతోఇట్టి విషయాన్ని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళితే వారు కమిషనర్ గారికి మెమో ఇవ్వడం జరిగింది.

టెండర్ ప్రక్రియలో భాగంగా 1 లక్ష రూపాయలు దాటితే ఈ ప్రోక్యుమెంట్ ద్వారా టెండర్ పిలవాలి. ఇవేవీ పాటించకుండా బ్లీచింగ్ పౌడర్, లైమ్ పౌడర్ లో నాణ్యతను చూడకుండా, కనీసం కౌన్సిల్ దృష్టికి తీసుకు రాకుండా,ఆఫీసులో దీనికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయకుండా అవినీతికి పాల్పడుతున్నాడు.

వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ విషయంలో కూడా లైసెన్స్ ఇవ్వడానికి అధికారులకు ఒకరోజు సమయము ఉంటుంది. ఇవేమీ పట్టించుకోకుండా కమిషనర్ రోజుల తరబడి లైసెన్స్ ఇవ్వకుండా తన లాగిన్ లో పెండింగ్లో పెడుతూ ఆఫీసులో బ్రోకర్లను నియమించుకొని వ్యాపారస్తుల తో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇట్టి విషయాన్ని కూడా అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తే షోకాస్ నోటీసు ఇవ్వడం జరిగింది. తనకు సి డి ఎం ఏ ఆఫీసులో పెద్ద పరిచయాలు ఉన్నాయని ఎవరు ఏం చేసినా తనకేమీ కాదు అని ధీమాతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఒక రూపాయికే ప్రతి ఇంటికినల్ల కలెక్షన్ ఇవ్వాల్సి ఉండగా ఒక్క కలెక్షన్ కు పదివేల రూపాయలు డిమాండ్ చేస్తూ కొంతమంది నియమించుకొని కొన్ని వందల కుటుంబాలతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. పై విషయాల పైన కూడా అడిషనల్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దశాబ్ది ఉత్సవాల పేరు చెప్పి నాలుగు లక్షల రూపాయలను చెక్కులపై పాత డేట్లు వేసి డ్రా చేయడానికి సిద్ధపడుతున్నాడు.

పై విషయాల పట్ల గౌరవ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మక్తల్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపైన విచారణ చేపట్టి కమీషనర్ మల్లికార్జున పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రసన్న, కర్ని లక్ష్మి, శంకరమ్మ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# మూడు కొత్త ఓపెన్ కాస్ట్‌లో బొంగు ఉత్పత్తి ప్రారంభం!




గోదావరిఖని (వాయిస్ టుడే): హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి ఎండి చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఈ ఏడాది కొత్తగా ప్రారంభించదలచిన వీకే కోల్ మైన్ (కొత్తగూడెం), రొంపేడు ఓపెన్ కాస్ట్ గని(ఇల్లందు), గోలేటి ఓపెన్ కాస్ట్ గని(బెల్లంపల్లి) గనులకు సంబంధించి ఇంకా మిగిలి ఉన్న అటవీశాఖ అనుమతులను తక్షణమే పొందేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ అనుమతులను సాధించిన వెంటనే డిసెంబర్ నెల నుంచి ఈ గనుల నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలన్నారు. వీకే కోల్ మైన్ కు సంబంధించి నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యం 43 లక్షలు అయినప్పటికీ ఈ ఏడాది కనీసం 7 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలన్నారు. జీకే ఓపెన్ కాస్ట్ గని (రొంపేడు ఓసి) వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 20 లక్షలు అయినప్పటికీ ఈ ఏడాది కనీసం 3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని, గోలేటి ఓపెన్ కాస్ట్ వార్షిక ఉత్పత్తి లక్ష్యం 35 లక్షలు అయినప్పటికీ ఈ ఏడాది కనీసం 5 లక్షల టన్నుల సాధించాలని లక్ష్యాలను నిర్దేశించారు.

ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో ఈ ఏడాది బొగ్గు తవ్వే ప్రాంతంలో గల వృక్ష గణన మరియు వాటి తొలగింపు కార్యక్రమాన్ని మరింత వేగంగా పూర్తి చేయాలని, సెప్టెంబర్ నాటి కల్లా అక్కడ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాదికి సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న 750 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలంటే కొత్త గనుల నుండి ఉత్పత్తి సాధించడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25 లో రామగుండం కోల్ మైన్ ను, ఎంవీకే ఓపెన్ కాస్ట్ గని, మరో రెండు ప్రతిపాదిత ఓపెన్ కాస్టు గనులకు సంబంధించిన అనుమతులను సాధించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు పోవాలన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఫైనాన్స్ మరియు పర్సనల్) ఎన్.బలరామ్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వీ కే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డి ఎన్ ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ శ్రీ సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జి.ఆల్విన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ కే సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ సి పి పి జక్కం రమేష్, జనరల్ మేనేజర్ మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ మల్లెల సుబ్బారావు, జనరల్ మేనేజర్ ఎస్టేట్స్ రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.




## కెసిఆర్ పథకాలు ఆకర్షితులై బిజెపి నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరికలు!

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ పథకాలకు ఆయన పాలనకు ఆకర్షితులై బి.ఆర్.ఎస్ పార్టీలో చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం హైదరాబాదు ఎమ్మెల్యే క్వాటర్స్ లో ఎమ్మెల్యే సమక్షంలో 8 వ కాలనొ బి.జే.పి పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ దాసరి రాజమెగిళి బి.ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఇంటికీ సంక్షేమం అందిస్తూ ప్రతి ముఖంలో ఆనందం నింపుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర మంత్రివర్యులు కేటిఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ సాగంటి శంకర్ దాతు శ్రీనివాస్ 8 వ కాలనీ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మెడి సదయ్య నాయకులు తోడేటి శంకర్ గౌడ్ బోడ్డుపల్లి శ్రీనివాస్ అచ్చె వేణు పులి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ పై అవగాహన సదస్సు



కోదాడ/నడిగూడెం ,జులై 5(వాయిస్ టుడే న్యూస్): సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ యస్ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి పరికే నాగభూషణం ఆధ్వర్యంలో నడిగూడెం ఎస్సై ఏడుకొండలు , నడిగూడెం లోని గురుకుల పాఠశాల నందు లో షీ టీమ్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సైబర్ నేరాలపై అవగాహన, మహిళలు , పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా బాల భవన్ విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడిగూడెం ఏఎస్ఐ జగన్నాథం , సూర్యపేట షీ టీం ఏ ఎస్ ఐ పాండు నాయక్ , షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ యాల్లారెడ్డి , పోలీస్ సిబ్బంది, వీరబాబు, భాస్కర్, వెంకటేశ్వర్లు,నరేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి , ఇన్చార్జి ప్రిన్సిపల్ వసంత ,మూర్తి , కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున,కృష్ణ , విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చల్లా అప్పిరెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



సూర్యాపేట: జులై 5(వాయిస్ టుడే) సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చల్లా అప్పి రెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతూ చల్లా అప్పిరెడ్డి(75) మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లా అప్పి రెడ్డి తండ్రి చల్లా సీతారాంరెడ్డి వేములపల్లి మండలంలో సిపిఎం పార్టీని నిర్మించాలని అన్నారు. నాడు జరిగిన వీర తెలంగాణ విప్లవ పోరాటంలో చల్ల సీతారాం రెడ్డి దొరలు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సీతారాం రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. వారి కుమారుడైన చల్లా అప్పి రెడ్డి సిపిఎం సభ్యునిగా కొనసాగుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని ఉన్నారు. అనేక ఉద్యమాలలో, పోరాటాలలో అప్పి రెడ్డి పాల్గొన్నారని గుర్తు చేశారు. యుటిఎఫ్ నాయకుడిగా పనిచేసి ఆ సంఘం విస్తరణ కోసం అప్పి రెడ్డి చేసిన కృషి మరువలేదని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ చల్ల సీతారాం రెడ్డి కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీకి అంకితమై పనిచేశారని అన్నారు. సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం వీరి కుటుంబం చేసిన త్యాగం మరువ లేనిదని అన్నారు. అమరవీరులు చూయించిన బాటలో నేటి యువత నడుం బిగించాలని అప్పుడే వారి ఆశయాలను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మల్లు వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**కరీంనగర్ జూలై 05(వాయిస్ టుడే )మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పిలుపు మేరకు ఈ రోజు నుస్తులాపూర్‌లో ముఖ్యమంత్రి ఉత్తరాలను పోస్ట్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్స్ సత్తినేని శ్రీనివాస్ పటేల్, దామెరకొండ సంతోష్ పటేల్ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు మెంగని రమేష్ పటేల్ నుస్తులాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బండమీది శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు.**

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



మునగాల జూలై 5(వాయిస్ టుడే) కోదాడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన జరిగే టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరుగును. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు,ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు నాయకులందరూ సకాలంలో హాజరు కావాలని మునగాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ గారు కోరారు.

## ఆపరేషన్ నిమిత్తమై ఓ నెగిటివ్ రక్తం అందజేత

### 51వ సారి రక్తదానం చేయడం అభినందనీయం

#### ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...




కామారెడ్డి జిల్లా జులై 05(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన హాజీర బేగం (58) కాలు ఆపరేషన్ నిమిత్తమై ప్రైవేటు వైద్యశాలలో ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ 51 వ సారి కామారెడ్డి బ్లడ్ సెంటర్ కెబిఎస్ లో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. 51వసారి రక్తదానం చేయడం అభినందనీయమని,కిరణ్ నేటి యువతకు సమాజానికి స్ఫూర్తిగా నిలిచాడని రక్తదానం చేసినందుకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు జీవన్,సంతోష్ వెంకట్‌లు పాల్గొనడం జరిగింది.

## పోగొట్టుకున్న బ్యాగును 20 నిమిషాలలో రికవర్..!

### చెన్నూరు సిఐ వాసుదేవరావు... రామగుండం పోలీస్ కమిషనరేట్

### పోగొట్టుకున్న బ్యాగును 20 నిమిషాలలో బాధితులకు అప్పగించిన చెన్నూరు సిఐ వాసుదేవరావు




పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) మంచిర్యాల జిల్లా చెన్నూరు చాకలి వాడకు చెందినటువంటి శిరీష W/o మధు, చెన్నూర్ బస్టాండ్ నుండి చాకలి వాడకు తన ఇంటికి వెళ్లే క్రమంలో తన హ్యాండ్ బ్యాగ్స్ ఆటోలో మర్చిపోవయని ఇంట్లోకి వెళ్ళాక గ్రహించి వెంటనే చెన్నూర్ పోలీస్ వారికి సమాచారం అందించగా వెంటనే స్పందించిన చెన్నూరు సిఐ వాసుదేవరావు వారు ఆటో ఎక్కిన మరియు ప్రయాణం చేసిన మార్గాలలో ఉన్న సిసి కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి వాటి ఆధారంగా 20 నిమిషాల్లో చెన్నూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అయినా ఖదీర్, బ్యాగ్ మరిచిపోయిన ఆటోను గుర్తించి బాధితులకు బ్యాగ్ ను సీఐ అందించడం జరిగింది. సమస్య తెలుపగానే వెంటనే స్పందించిన పోలీసులకు శిరీష కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.




## బిఆర్ఎస్ భరోసా యాత్రను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్) బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య లక్ష్మీ, పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి భరోసా యాత్రను ప్రారంభించారు పోచమ్మ గుడి నుండి లక్ష్మీ నగర్. మేదరబస్తీ. కళ్యాణ్ నగర్. మీదిగా ప్రధాన చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎల్లయ్య, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని బిఆర్ఎస్ భరోసా యాత్రను ప్రారంభించడం జరిగింది రాష్ట్రంలో పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలతో కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని.కాంగ్రెస్ బిజెపి పార్టీలు విమర్శలు చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో యాదవ్ లు టికెట్ ఇవ్వాలి.. గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారు ఈ ప్రాంతంలో నిరుద్యోగులను ఆదుకోలేక పోయారు అవినీతి ప్రాంతంగా మారిపోయింది ఈ ప్రాంతంలో దోపిడీదారులు దొంగలు ఎక్కువైపోయారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్మికులు కొమ్ము కుమారస్వామి, బి మహేందర్, పి కిషన్, జె రాజ్ కుమార్, పి కొమురయ్య, బి లక్ష్మీనారాయణ, సిహెచ్ రాజమల్లు, బి శ్రీనివాస్, ఎం లక్ష్మణ్, ఎం రవి, పి నరసయ్య, అధిక సంఖ్యలో మహిళలు నాయకులు పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సమావేశం...!

### హాజరైన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని: (వాయిస్ టుడే న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు అమలవుతున్న రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలపై బుధవారం అసెంబ్లీలోని సమావేశ మందిరంలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ బిసి సంక్షేమ కమిటీ సమావేశంలో చర్చించారు. కమిటీ చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## చదువుకున్న పాఠశాలకు బీరువా వితరణ

మునగాల జూలై 05 (వాయిస్ టుడే ): 1993-94 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మునగాలలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల తరపున పాఠశాలకు బుధవారం బీరువా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు 1993-94 పదవతరగతి విద్యార్థులను అభినందించారు.

## రైతుల ధర్నా




కోదాడ/నడిగూడెం, జులై 5 (వాయిస్‌టుడే): అఖిల పక్షం రైతు సంఘం ఆధ్వర్యంలో నడిగూడెం ఎస్బిఐ బ్యాంక్ ముందు రైతుల ఖాతాకు వేసిన లాక్ వెంటనే తీయాలని బుధవారం ధర్నా నిర్వహించి మేనేజర్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కిసాన్ సెల్ జిల్లా నాయకులు భూతుకూరు వెంకట్ రెడ్డి,బృందావనం పురం సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతులు పుట్ట చంద్రయ్య, దాసరి రవి, కమపాటి శ్రీను, కాసాని గోపాలకృష్ణ, బొడ్డు నగేష్, పుల్లయ్య, గునుగుంట్ల బిక్షం, తిరపయ్య, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: మంత్రి కొప్పుల

## సీఎం కేసీఆర్ నిర్ణయాలతో విద్యారంగం బలోపేతం

### టిఎస్ డబ్ల్యూఆర్ డిసిడబ్ల్యూ కరీంనగర్ సంచికను ఆవిష్కన



జగిత్యాల బ్యూరో (జులై 05,23)వాయిస్ టుడే:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నగునూర్ ప్రిన్సిపాల్ అధ్యాపకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై చైత్ర ది బిగినింగ్ సంచిక ను ఆవిష్కరించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని తెలియజేసే ప్రదర్శనలు సాంస్కృతిక ప్రదర్శనలు మాస్ అసెంబ్లీ ను మంత్రి అభినందించారు.అంతకు ముందు కళాశాల ఆవరణలో మంత్రి మొక్కల నాటారు.ఈ కార్యక్రమంలో మంత్రి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురుకుల నిర్వహణ గురించి అవగాహన కల్పించి విద్యార్థులు వారి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురుకులలో ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి 1లక్ష 20 వేల ప్రభుత్వం విచ్చేస్తున్నది,ముఖ్యమంత్రి కెసిఆర్ ఒకేసారి 30 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రారంభించారు.నాటి పాలకులు నిర్లక్ష్యం, వసతుల లేమితో కుదేలైన విద్యారంగం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతో బలోపేతం అయ్యిందన్నారు. తెలంగాణలో గురుకుల విద్యా వ్యవస్థను ఉన్నత స్థాయికి తీసుకు వచ్చారని చెప్పారు.ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గురుకులాలు పేరుకు మాత్రమే ఉండేవి, అప్పుడు పిల్లలను చేర్తిచడాని తల్లి తండ్రులు ముందుకు రాకపోయే వారు కాదు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో గురుకులాలకు మహర్దశ పట్టింది, ఇప్పుడు ఈ గురుకులాల్లో అడ్మిషన్లు దొరకడం లేదు,రాష్ట్రఆవిర్భవానికి ముందు 298 గురుకుల విద్యాసంస్థలు ఉండగా, వాటిని ఒక వెయ్యి 30కి పెంచుకోవడం జరిగిందన్నారు.కోట్లాది రూపాయల నిధులతో సకలవసతులు సమకూర్చుకొని కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యా బోధన జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు.విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలతో గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులు ఎందరికే ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రతీ ఏటా గురుకుల విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం పోటీ పెరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రమే ఎడ్యుకేషన్ హబ్ గా రూపుదిద్దుకున్నదని చెప్పుకొచ్చారు. దేశంలోని ఇతర రాష్ట్రాలన్ని తెలంగాణ వైపు చూస్తున్నాయని చెప్పారు, మనఊరు మనబడితో ఎవరూ ఊహించనంతగా ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మార్చుకోగలిగామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మంత్రి చెప్పారు.ఇంగ్లీష్ మీడియంతోపాటు డిజిటల్ విద్యాబోధన అందించడంతోప్రతి ఏటా ఉత్తీర్ణతా శాతం పెరుగుతున్నదన్నారు. పోటీ పరీక్షల్లో గురుకుల విద్యార్థులు ప్రతిభచాటుతూ తెలంగాణ ఖ్యాతిని దేశ వ్యాప్తంగా తెలియచేస్తున్నారని న్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ లో మంచి గైడ్ లైన్స్ పాటించడంతో 95 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఇది తెలంగాణ ప్రభుత్వం గొప్పతనం అన్నారు.జాతీయ స్థాయిలో మూడు వేల మంది విద్యార్థులకు వివిధ స్థాయిల్లో అవకాశం దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగంలో మరిన్ని విజయాలు తప్పక చేకూరుతాయని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## అడవి బిడ్డల కల నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్

### మండలంలో పోడు భూముల పట్టాలు పంచిన ప్రభుత్వ విప్ రేగా

అశ్వాపురం, జులై 5. (వాయిస్ టుడే న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పోడు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని 17 గ్రామపంచాయతీ చెందిన 2454 రైతులకు గాను 5221 ఎకరాలకు సంబంధించిన పోడు పోడు పాస్ పుస్తకాల పంపిణీని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. తొలిత రైతులు, పార్టీ ముఖ్య నాయకులు డప్పు చప్పులతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.

ఈసందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే రైతులకు భరోసా ఉంటుందని అన్నారు. పోడు భూముల పట్టా పాస్ పుస్తకాలు పంపిణీతో గిరిజన జీవితాలలో వెలుగులు నిండుతున్నాయని అన్నారు.

అడవి బిడ్డల బతుకులకు బిఆర్ఎస్ సర్కార్ పాలనలో భరోసా వచ్చింది అని అన్నారు. పోడు భూముల పట్టా పాస్ పుస్తకాలతో రాష్ట్రంలో గిరిజనులకు స్వర్ణ యుగం మొదలైందని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల చిరకాల కోరికను బిఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిందని అన్నారు. ఆనాడు జల్ జంగిల్ , జమీన్ కోసం పోరాడిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీమ్, సేవాలాల్ ల ఆదర్శాన్ని పునికి పుచ్చుకొని నేడు గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి వారి సరసన చేరిన మహానీయుడు సీఎం కేసీఆర్ ని కొనియాడారు.

కాంగ్రెస్ బిజెపి మోసపూరితత మాటలను నమ్మకుండా ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేసి బిఆర్ఎస్ పార్టీని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో మూడోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పోడు రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడంతో పాటు రైతు బంధు పథకం ద్వారా ఎకరానికి 10 వేలు అందిస్తున్నాడని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబాలకు 5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గిరిజనులకు ఎన్నో ఇబ్బందులు తప్పాయని, సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో తీసుకున్న నిర్ణయాల కారణంగానే పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గ్రూప్ రాజకీయాలు బయటపడ్డాయి

### ప్రజామిత్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్



కరీంనగర్ జూలై 05(వాయిస్ టుడే )బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను తొలగించి కిషన్ రెడ్డిని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడంతో బీజేపీలో గ్రూప్ తగాదాలు బయటపడ్డాయని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు. మాట్లాడుతూ.. నిన్న మొన్నటిదాకా రాష్ట్ర ప్రభుత్వంపై బండి సంజయ్ మండిపడ్డ మాటలన్నీ బీజేపీ శ్రేణులు, ప్రజలు ఇక పట్టించుకోరు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పడిపోయినట్లే అన్నారు. ఈటల రాజేందర్ ను బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్ గా నియమించినప్పటికీ ఆయన ప్రభావం ఎన్నికల్లో ఉండదన్నారు. ఈటల రాజేందర్ బీసీ అని బీజేపీ ప్రచారం చేసిన ఫలితం ఉండదన్నారు. రాబోయే ఎన్నికల అనంతరం వాళ్లకి ఇది అర్థమవుతుందన్నారు. అట్లా అనుకుంటే బండి సంజయ్ బీసీ కదా ! అని కొరివి వేణుగోపాల్ అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణన కూడా చేయడం లేదని, దీంతో బీసీలు బీజేపీకి దూరమే అవుతారన్నారు. బీజేపీ శ్రేణుల్లో రాష్ట్ర అధ్యక్షులు మార్పుతో అయోమయం నెలకొందన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ కి బిగ్ ఫైట్ జరగబోతుందన్నారు. బీజేపీ అధ్యక్షుడు మార్పు తెలంగాణలో బీజేపీ బీఆర్ఎస్ ఒకటే నని ప్రజలకు అర్థమైపోతుందన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల అప్పుడు ముందస్తు ఎన్నికలకు వెళ్లడంతో బీజేపీ టీఆర్ఎస్ కు పరోక్షంగా సహకరించిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు చంద్రయ్య, చిగిరి శ్రీధర్, కడపల విజయకుమార్, చంద్రశేఖర్, రామ్ రెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జులూరు గ్రామంలో పర్యటించిన భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి



భువనగిరి,జూలై 5 వాయిస్ టుడే (ప్రతినిధి):-భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి భూదాన్ పోచంపల్లి మండలం జులూరు గ్రామపంచాయితీ అలినగర్ లో యాదవ సంఘ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జూలూరు గ్రామంలో పర్యటించి ఫైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు మరియు గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రజక సంఘం , కురుమ సంఘల భవనాలకు పునరుద్ధరణకు ఆమోదం తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజెపి ప్రచారం



అశ్వాపురం 05 (వాయిస్ టుడే న్యూస్) అశ్వాపురం మండలం లో గత నెల 29వ తేదీ నుండి ఈనెల 4 వ తేదీ వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భీమవరం పట్టణం నుండి స్వల్పకాలిక విస్తారక్ గా విచ్చేసిన అడబాల శివ మండలంలోని పోలింగ్ బూతులు శక్తి కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులు గ్రామ పెద్దలు మరియు మండలంలోని ప్రముఖ వ్యక్తులను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ వారి సలహాలు సూచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా భారతీయ జనతా పార్టీ అశ్వాపురం మండల శాఖ తరపున వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అడబాల శివ మాట్లాడుతూ మండలంలో పర్యటించి సేకరించిన సమాచారం ప్రకారం ప్రతి పోలింగ్ బూత్ లో పార్టీ పటిష్టం చేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ముద్ర యోజన ఉజ్వల సుకన్య సమృద్ధి యోజన మరియు వివిధ పథకాల లబ్ధిదారులను కలిసినప్పుడు ప్రధానమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ యొక్క పథకాలు మాకు చాలా ఉపయోగపడ్డాయని చెప్పారని మండలంలోని నాయకులు కార్యకర్తలు మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు .ఈ యొక్క పర్యటన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్ పుణ్ణం బిక్షపతి ,నియోజకవర్గ విస్తారక్, కొండి ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురకంటి లింగారెడ్డి, మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లులింగారెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మా సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల,జూన్ 5 (వాయిస్ టుడే) వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో వివిధ దశల్లో ప్రగతి లో ఉన్న అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్, ఆర్ అండ్ బి, పర్యాటక ,ఆలయ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతి పై మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పర్యాటక ,ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.మూల వాగుబ%శీ%డ్ సుందరీకరణ, అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేసి మున్సిపాలిటీ కి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులు ఆదేశించారు.మల్లారం రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను, ల్యాండ్ పూలింగ్ లే అవుట్ అభివృద్ధి పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలనీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.బయో గ్యాస్ ఎలక్ట్రికల్ జనరేషన్ ప్లాంట్ ను సాధ్యమైనంత త్వరగా ఆపరేషన్ లోకి తేవాలన్నారు.వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి అన్నారు. గుడి చెరువు బ్యూటీ ఫికేషన్ పనులను తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పర్యటక శాఖ అధికారులు ఆదేశించారు.ఆలయ అభివృద్ధి పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు.

## బీసీల సమస్యలను స్థానిక మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాను

### బీసీ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు



రాజన్న సిరిసిల్ల జిల్లా: జులై 05 (వాయిస్ టుడే ప్రతినిధి) హైదరాబాదులోని మెట్రో భవన్ లో మంత్రి కేటీఆర్ ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా మంత్రిగారితో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు సామాజిక సమస్యలతో పాటు సిరిసిల్ల నియోజక వర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు పర్శ హన్మాండ్లుతెలిపారు. సిరిసిల్ల నియోజక వర్గంలో చరిత్రలో చెప్పుకునే విధంగా అభివృద్ధి పనులు జరిగాయని ,అసంపూర్తిగా ఉన్న సమస్యలను కూడా పూర్తి చేసుకుందామని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ అన్నారని పర్శ హనమండ్లు పలు బీసీ సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు పర్శ హన్మాండ్లు తెలిపారు, బీసీ సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తానని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినట్లు బీసీ సంఘం రాష్ట్ర నేత పర్శ హనుమండ్లు తెలిపారు.

## ఎన్ఎంఆర్ ఉద్యోగులుగా గుర్తింపు

### -హర్షం వ్యక్తం చేసిన ప్రయివేటు ఉద్యోగులు



కరీంనగర్ జూలై 05(వాయిస్ టుడే )కరీంనగర్ నగరపాలక సంస్థలో కొద్ది సంవత్సరాలుగా మంచి నీటి విభాగంలో పని చేస్తున్న 10 మంది ప్రయివేటు ఉద్యోగులకు మేయర్ యాదగిరి సునీల్ రావు చొరవతో ఊరట లభించింది. కొద్ది సంవత్సరాలుగా మంచి నీటి సరఫరా విభాగంలో 10 మంది ప్రయివేటు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న ఈ ఉద్యోగులను ప్రభుత్వం (సీడీఎంఏ) ఎన్ఎంఆర్ ఉద్యోగులుగా గుర్తిస్తూ సరైన పే స్కేల్ వేతనంతో ప్రత్యేక జీవోను జారీ చేయడంతో సంబంధిత ఉ ద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ సునీల్ రావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మేయర్ ఉద్యోగులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించిన చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీరు పని చేస్తున్న విభాగంలో నగర ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండ ఇంకా క్రమశిక్షణ, నిబద్ధతతో బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. కష్టపడి పనిచేసే ప్రతి ఉద్యోగికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపునిస్తుందని తెలిపారు.




## ఫిర్యాదుతో ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### -ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు తిప్పరపు రోహిత్

కరీంనగర్ జూలై 05(వాయిస్ టుడే )ఈ టెక్నో, ఒలంపియాడ్ తోక పేర్లతో నడుపుతున్న కాకతీయ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఎస్ఐ నగర అధ్యక్షుడు తిప్పరపు రోహిత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నగర కమిటీ ఆధ్వర్యంలో తోక పేర్లతో నడుపుతున్న పాఠశాలపై మండల విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు తిప్పరపు రోహిత్ మాట్లాడుతూ..పట్టణంలో ఈ టెక్నో, ఒలంపియాడ్ తోక పేర్లతో నడుపుతున్న కాకతీయ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యను వ్యాపారమే లక్ష్యంగా పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ ఇష్టానుసారంగా తల్లిదండ్రులను మోసం చేయడం లక్ష్యంగా వారిని మభ్యపెడుతూ కేవలం అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో కచ్చితంగా పుస్తకాలు, యూనిఫాం కొనాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగర వ్యాప్తంగా ప్రయివేటు పాఠశాలలో విచ్చలవిడిగా అడ్మిషన్ పేరిట 5000 నుంచి సుమారు పదివేల వరకు వసూలు చేస్తూ సామాన్య ప్రజలు ఏ విధంగా చదువుకోగలుగుతారని, కనీసం పాఠశాలలో ఫైర్ సేఫ్టీ కూడా లేకపోవడం, ఇరుకు గదులలో విద్యను బోధిస్తూ కంప్యూటర్ ల్యాబ్స్ లేకపోయినా నడుపుతూ వ్యవహరిస్తున్న వారిపై తక్షణమే అధికారులు నిర్లక్ష్యం చేయకుండా కాకతీయ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మనోజ్, గర్ల్స్ కో కన్వీనర్ శ్రీవాణి, చంటి తదితరులు పాల్గొన్నారు.



**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వలిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ పార్టీ మాజీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్ మాతృమూర్తి లక్ష్మమ్మ మరణించడం తో కంచనపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి నివాళు లర్పించిన భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి తదితరుల దృశ్యం.**

# విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోని, పఠనాసక్తిని పెంచుకోవాలి: జిల్లా కలెక్టరు పమేలా సత్పతి





భువనగిరి, జూలై 5 (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, పఠనాసక్తిని పెంచుకోవాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి అన్నారు. బుధవారం నాడు భువనగిరి మండలం చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ లైబ్రరీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులలో పఠనాసక్తిని,చదువు పట్ల ఆసక్తిని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు క్రమం తప్పకుండా పుస్తకాలను చదువాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న పఠనోత్సవ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యం పెరిగేందుకు వీలుగా బుధవారం బోధన కార్యక్రమాల ద్వారా బిగ్గరగా ధారాళంగా చదవించడం జరిగిందని, తద్వారా విద్యార్థులలో పఠనా నైపుణ్యాలు పెంపొందాయని, బుధవారం బోధన కార్యక్రమం విజయవంతం అయ్యిందని, దీనిని స్పూర్తిగా తీసుకొని రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్రం మొత్తం గత జూన్ 26 నుండి ఈనెల 31 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించి వారిలో నైపుణ్యాలను వెలికితీయడమే దీని లక్ష్యమని ఆమె అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పఠనం చాలా ముఖ్యమైన అంశమైనందున ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహించాలని,అలాగే పాఠశాలల్లో ఉన్న లైబ్రరీ బుక్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులలో ధారాళంగా చదవడంతోపాటు చక్కటి చేతిరాత అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టుగా పీపుల్ ఫర్ ఇండియా వారు మొబైల్ లైబ్రరీ ద్వారా భువనగిరి మండలంలోని పాఠశాలలకు బుక్స్ అందిస్తున్నారని, ప్రతి వారం వచ్చి కొత్త పుస్తకాలు ఇవ్వడం జరుగుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడానికి మొబైల్ లైబ్రరీని ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. పాఠశాలలో పఠనోత్సవం,బుధవారం బోధన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థులను తగిన విధంగా తర్ఫీదు చేయడానికి ఒక ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎస్.భాస్కర్, ఉపాధ్యాయ బృందాన్ని, అలాగే బుధవారం బోధనలో బాగా చదువుతున్న విద్యార్థులను, సమన్వయంతో పాఠశాల అభివృద్ధి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను, అలాగే స్థానిక సర్పంచ్,ఎంపిటిసిలు తమ పిల్లలను ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నందుకు అభినందించారు. తదుపరి మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు,మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ మాట్లాడుతూ, మన ఊరు మన బడి క్రింద పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు సమకూరుతున్నందున, ప్రభుత్వం ఉచిత పుస్తకాలు,రాగిజావ తదితర విద్యార్థులకు ఉపయోగపడే చర్యలు తీసుకున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్లు పెరగడానికి కృషి చేయాలని, ఈ సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఫలితాలతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు పదికి పది జిపిఎ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపిపి నరాల నిర్మల,జడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, సర్పంచ్ చిన్నం పాండు,ఎంపిటిసి కొండల్ రెడ్డి, స్కూలు మేనేజిమెంట్ కమిటీ చైర్మన్ కె.భాస్కర్,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పి.వెంకట్రామిరెడ్డి,వనజ, నగరాజకుమారి,సయ్యద్ అలీ, ఎం.వేణుగోపాల్,పి.యాదగిరి, బి. సుజాత,పి.సువర్ణ,కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి

భువనగిరి,జూలై 5 (వాయిస్ టుడే ప్రతినిధి):- తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రి గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులు, అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణ పనులు, పీహెచ్సీ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేయాలని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ ,సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఈ ఈ వెంకటేశ్వర్లు, డి ఈ శివకుమార్,ఏఈ తులసి కృష్ణ, ఉపసర్పంచ్ పలుగుల మధు, వార్డు సభ్యులు బొల్లారం రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటనకు సర్వం సన్నద్ధం

రాజన్న సిరిసిల్ల, జులై 5 (వాయిస్ టుడే) గురువారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె. తారకరామారావు, రాష్ట్ర ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.గురువారం మంత్రులు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా తంగళ్లపల్లి మండలం, జిల్లెల వ్యవసాయ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులు అర్పించనున్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో చిన్న తరహా కుటీర వ్యాపారం చేసుకునే 128 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేయనున్నారు. తదనంతరం పద్మనాయక కల్యాణ మండపంలో పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 1650 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేయనున్నారు.

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

మంత్రుల పర్యటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, ఎన్. ఖీమ్యా నాయక్ లు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి రెవెన్యూ అధికారి టి. శ్రీనివాస రావు, వేములవాడ ఆర్డీఓ పవన్ కుమార్, జెడ్పీ సీఈవో గౌతం రెడ్డి, పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహశీల్దార్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా


వేములవాడ, జులై 5 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు )సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ఇల్లు లేని నిరుపేదలందరి కలుపుకొని ధర్నా నిర్వహించి, అనంతరం ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కన్వీనర్ ఎర్రవెల్లి నాగరాజు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ఇప్పటివరకు ఒక్క నిరుపేదను కూడా గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పరిస్థితి లేదని ఇప్పటికే నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన రమేష్ బాబు ఇన్ని సంవత్సరాలు కాలంలో ఏ ఒక్క నిరుపేద కూడా ఎందుకు డబ్బులు బెడ్ రూమ్ కట్టి ఇవ్వలేదని ప్రశ్నించారు వేలాది మంది నిరుపేదలు సొంత ఇల్లు లేక కిరాయి ఇంట్లో అద్దెకి ఉంటూ జీవనం గడుపుతున్నారని వారికి సొంతింటి కల ఎప్పుడు నెరవేరుతుందని అన్నారు ఇప్పటికే సిపిఎం ఆధ్వర్యంలో పలు దఫాలుగా ఆందోళనలు నిర్వహించామని అధికారులకు సైతం వినతి పత్రాలు అందజేశామని కానీ ఫలితం మాత్రం శూన్యం అని అన్నారు పేదల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెబుతామని అన్నారు వెంటనే ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూములు ఇచ్చి ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులో ఇల్లు లేని నిరుపేదలు అందరు కలుపుకొని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్ మరియు ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.

## అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి విశ్వకర్మకు లక్ష రూపాయలు వెంటనే మంజూరి చేయాలి

### విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహ చారి



భువనగిరి,జూలై 5 (వాయిస్ టుడే ప్రతినిధి):-అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి విశ్వకర్మకు లక్ష రూపాయలు వెంటనే మంజూరి చేయాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన బీసీలకు లక్ష రూపాయల పింఛన్ ద్వారా అందించే లక్ష రూపాయల పింఛన్లు మా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణులకు కూడా చాలామంది జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్నారన్నారు.అర్జీ పెట్టుకున్న ప్రతి అర్హత గల విశ్వబ్రాహ్మణులకు లక్ష రూపాయలను మంజూరు చేయాలని అదేవిధంగా త్వరలో ఎన్నికలు వస్తున్నందున ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల కోడ్ రాకముందే సంబంధిత అన్ని చర్యలు చేపట్టి ఆదేశాలు జారి చేసి ఇబ్బందులల్లో జీవనం సాగిస్తు కార్పొరేట్ వ్యవస్థలను తట్టుకొలేక ఇబ్బందుల పాలవు తున్నటువంటి విశ్వకర్మ వృత్తి దారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నందున విశ్వకర్మ ప్రజలందరికీ లక్ష రూపాయలు పథకం వెంటనే అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహంకాళి సురేష్ చారి,నామోజు రాజు చారి, రాళ్ల బండి కృష్ణ చారి, తంగళ్ళపల్లి గిరిదరాచారి,ఎర్రోజు నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పంటల వివరాలను తెలియజేసి ఎరువులు తీసుకెళ్లి సమృద్ధిగా పంటలు పండించండి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి

భువనగిరి,జూలై 5 (వాయిస్ టుడే ప్రతినిధి):- పంటల వివరాలను 15 రోజులలో ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఏడీలు,మండల వ్యవసాయ,అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులతో రైతుబంధు,రైతు బీమా,పంట వివరాలు నమోదు, ఎరువులు,విత్తనాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు 10 వేల 7 ఎకరాలలో వరి నాట్లు అయ్యాయని,లక్షా 78 వేల 607 ఎకరాలు వరి నాట్లకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. లక్షా 127 ఎకరాలలో పత్తి పంట వేయడం జరిగిందని,అలాగే కందులు 180 ఎకరాలలో వేశారని,మిగతా పంటలన్ని కలిపి 8 వేల ఎకరాలలో వేయడం జరిగిందని ఆమె అన్నారు. పంటల పూర్తి వివరాలను 15 రోజుల లోపు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎరువులపై మాట్లాడుతూ జులై మాసం చివరి వరకు జిల్లాలో 16,947 మెట్రిక్ టన్నులు అవసరం కాగా 16,397 మెట్రిక్ టన్నుల స్టాక్ ఉందని,క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా జరుగాలని ఆదేశించారు. రైతుబంధుపై సమీక్షిస్తూ.. జిల్లాలో 2 లక్షల 66 వేల 881 పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని, 18,611 పాస్ పుస్తకాలు పెండింగులో ఉన్నాయని,వీటిని ఈనెల ఏడవ తేదీలోగా డాటా తీసుకొని రైతుబంధు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. రైతు బీమాపై మాట్లాడుతూ జిల్లాలో 20 కేసులు పెండింగులో ఉన్నాయని,వీటికి సంబంధించిన పత్రాలతో రెండు రోజుల్లోపు అప్లోడ్ పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమీక్షా కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## యాగంలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామల దేవి

చేవెళ్ల...జూలై 5 (వాయిస్ టుడే): శంకర్‌పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామ శివారులో గల ప్రగతి రిసార్ట్స్ లో అప్తోర్యామ ఉత్కృష్ట సోమయాగోత్సవాలు చైర్మన్ జిబికే రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు గర్వపత్యా చిత్యువధానం, ప్రాయణీయ ఇష్టి, వేది కరణం సోమక్రమం, ఆదిత్యేష్టి, ప్రాత: ప్రవర్గ్యం, ఉపసత్తులు, సుబ్రమణ్య ఆహ్వానం, ప్రథమ చితి ఉపధానం, సాయం ప్రవర్గ్యం, సుబ్రమణ్య ఆహ్వానం తదితర కార్యక్రమాలు వేద పండితులతో పూజలు యాగాలు నిర్వహించారు. ప్రగతి సుధామ ప్రకృతి మాతా ఫౌండేషన్ ప్రాంగణంలో 13వ తేదీ వరకు ఈ యాగం కొనసాగనుందని చైర్మన్ ఆన్నారు. శ్రీయామవరం దీక్షిత అనంతకృష్ణ వాజపేయ యాజి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రగతి గ్రూప్ యండి అజయ్ చంద్ర, డైరెక్టర్ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, బయోడైవర్సిటీ చైర్మన్ డా. తులసిరామ్, రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా, డా. రామా, డా. హరి, మాజీ కేంద్రమంత్రి, కృష్ణంరాజు సతీమణి శ్యామల దేవి, డా. రవీందర్ మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## గీత కార్మికులందరూ లైసెన్సులు తీసుకోవాలి: కేఎల్ఎన్ ప్రసాద్



కోదాడ/చిలుకూరు: జులై 5 (వాయిస్ టుడే) అర్హులైన గీత కార్మికులందరు లైసెన్సులు తీసుకోవాలని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో చిలుకూరు గీత కార్మికులకు ఎక్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాపింగ్ టెస్ట్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ వ్యాప్తంగా గీత కార్మికులకు టాపింగ్ టెస్టు చేయించి లైసెన్సు మంజురు చేయించనున్నట్లుగా తెలిపారు. అర్హత కలిగిన గీత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాదుకు గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ సత్యనారాయణ ఎక్సైజ్ సిబ్బంది శ్రీనివాస్, రాము,మాజీ ఎంపీపీ కొండా అన్నపూర్ణ, ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, గౌడ సంఘం నాయకులు కొండా సోమయ్య, యడవెల్లి పుల్లారావు. చిలుకూరు కల్లుగీత సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మరథీ సైదులు, కొండా వీరబాబు, డైరక్టర్ బెల్లంకొండ సూర్యప్రకాశ్, అమరగాని కాశయ్య, కొండా వెంకయ్య, బాలేబోయిన రవి, మొక్క లక్ష్మీనారాయణ గుండు వీరబాబు, ధనమూర్తి, వినయ్ పాల్గొన్నారు.



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ గా మాజీ మంత్రి హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ నియమితులైన సందర్భంగా బుధవారం ఆయనను బొక్క నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తులసి రామ్ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు శార్వాకప్పి సత్కరించారు. వీరితోపాటు కార్యక్రమంలో శంకర్పల్లి మండల సీనియర్ నాయకులు ఎల్ ప్రభాకర్ రెడ్డి, శంకర్పల్లి బిజెపి నాయకులు పాల్గొన్నారు

## నాగ్య నాయక్‌ని కలిసిన బాబు



హుజూర్ నగర్ ,జూలై 5 (వాయిస్ టుడే) సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ బి నాగ్య నాయక్ ని గౌరవప్రదంగా సికింద్రాబాద్ రైల్ నిలయం లో బుధవారం మఠంపల్లి మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాబు నాయక్ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు నల్గొండ పార్లమెంట్ సభ్యులు నల్లమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హైదరాబాదు నుండి తిరుపతి ఇతర కేంద్రాలకు వెళ్లే 8 రైళ్లను మిర్యాలగూడ నల్గొండ రైల్వే స్టేషన్ లో ఆగేందుకు జీవో తీసుకురావడం ఎంతో సంతోషకరమన్నారు ప్రయాణికులకు రవాణా భారం తగ్గించే నేపథ్యంలోఉత్తమ్ చేసిన కృషి మరువలేనిది అన్నారు ఆయన వెంట రైల్వే జేఈ రవి నాయక్ సూపర్డెంట్ సైదులు నాయకులు ఉన్నారు.



## ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి

మనోహరాబాద్, జులై 5 వాయిస్ టుడే న్యూస్:- మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు సదాకాలం నా పక్షంగా ఉండాలని నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు శివంపేట్ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జడ్పిటిసి సత్యనారాయణగౌడ్, భగవాన్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచ్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, వార్డు వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీహరి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పరంపర కొనసాగుతుంది

**మంచి చేసేవారిని ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకుంటారు**


**అసత్య ఆరోపణలతో నాపై విమర్శ చేసే వారు అభివృద్ధిలో నాతో పోటీపడాలి**

**కేసిఆర్ కుటుంబాన్ని తిట్టడానికి మోడీ తెలంగాణకు రావాల్సిన అవసరం లేదు: - మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

వేల్పూర్: బాల్కొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం నాడు శంకుస్థాపన చేశారు. వేల్పూర్ మండలం వేల్పూర్ - పచ్చల నడ్కూడా గ్రామాల మధ్య 5.88 కోట్లతో బిటి రోడ్ డబుల్ లైన్ గా పనుల శంకుస్థాపన,పచ్చల నడ్కుడా - కొత్తపల్లి గ్రామాల మధ్య (చింతలూరు వరకు) 9 కోట్లతో BT రోడ్ డబుల్ లైన్ పనుల శంకుస్థాపన,మోతె నుండి బడా భీంగల్ వయా అక్లూర్ 6.60 కోట్లతో బి.టి రోడ్ డబుల్ లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సీఎం కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ప్రతి పక్షాలు ఎంత అసత్య ఆరోపణలు చేస్తే అంతకు రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తా..విమర్శలకు వెన్నక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటే ఏం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు కేంద్రంలో ఉన్న పువ్వు గుర్తు పార్టీ వాళ్ళు నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు. అభివృద్ధి లో తనతో పోటీ పడాలని,అభివృద్ధి నిధుల మంజూరు చేయించి తనలాగా జి ఓ కాపీలు చూపెట్టాలని సవాల్ చేశారు. అభివృద్ధి చేస్తున్న వారెవరో మాటలు చెప్తున్న వారెవరో ప్రజలకు తెలుసని తనను బాల్కొండ నియోజకవర్గ ప్రజలు గుండెలో పెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. మంచి పనులు చేస్తున్న వారిని ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడు కుంటారని ధీమా వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటన పై విలేకరులు అడిగిన ప్రశ్నపై మంత్రి మాట్లాడుతూ... "మోదీ పర్యటన కు వచ్చే ముందు 1000 కోట్లు రెండు వేల కోట్ల ప్యాకేజ్ ఇచ్చి తెలంగాణ కు రావాలి.గుజరాత్, యూపీ, కర్ణాటక కు ఎలాగైతే మెట్రో పనులకు డబ్బులు ఇచ్చావో అలాగే తెలంగాణ మెట్రో పనులకు డబ్బులు ఇవ్వాలి. కాళేశ్వరం ,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి.తెలంగాణ కు వచ్చి కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడానికి కవిత ను జెల్లో వేస్తాం అని అనడానికి తెలంగాణ కు రావద్దు. అన్ని రాష్ట్రాల ను సమానంగా చూసే బాధ్యత ప్రదాని పై ఉంటుంది ప్రధాని అన్ని రాష్టలకు తండ్రిలాటివాడు. యూపీ గుజరాత్ కి డబ్బులు ఎక్కువిచి తెలంగాణ మొండి చేయి చూపడానికి తెలంగాణ కు రావద్దు"అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,బి ఆర్ ఎస్ నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## మంత్రి పువ్వాడ అధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా..

**జూలై 7 నుండి సెప్టెంబర్ 23వరకు ధరకాస్తు.**

**మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు..**

**లైసెన్స్ ఫీజ్‌ను భరించనున్న పువ్వాడ ఫౌండేషన్**

**విలేకరుల సమావేశంలో మేయర్, సుడా చైర్మన్, RTO**

ఖమ్మం : ఖమ్మం నియోజకవర్గం ప్రజలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ను అందించనున్నారు.ఈ మేరకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో VDOS కాలనీ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక మీ సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. 18 సంవత్సరాల నిండిన వారు టూ, త్రీ, ఫోర్ వీలర్ కోసం స్లాట్ బుక్ చేసుకుని ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ను అందుకోవాలని కోరుతూ మంత్రి క్యాంపు కార్యాలయంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, RTO కిషన్ రావు, జిల్లా RTA మెంబర్ వల్లభనేని రామారావు, RJC కృష్ణ, BRS నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, AMVI వరప్రసాద్, వీరు నాయక్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం నియోజకవర్గం ప్రజలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ యువతను దృష్టిలో ఉంచుకుని వారికి ఉచితంగా అందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.జూలై 7 నుండి సెప్టెంబర్ 23వరకు(21వ తేదీ నుండి 23 వరకు రఘునాథపాలెం మండలం) ఈ లైసెన్స్ మేళాలో 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ మేళా ద్వారా క్యాంపు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకుని ఆ అవకాశాన్ని సద్వినియగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, చిరు వర్తక, వ్యాపారులు, నిరుద్యోగులు డ్రైవింగ్ లైసెన్స్‌లు తప్పక తీసుకోవాలన్నారు. వాటికి అయ్యే లైసెన్స్ ఫీజ్ పువ్వాడ ఫౌండేషన్ భరిస్తుందని డివిజన్ లోని దరఖస్తుదారుకు ఆయా డివిజన్ కార్పొరేటర్‌ల అధ్వర్యంలో మీకు కేటాయించ బడిన తేదీల్లో వచ్చి లైసెన్స్‌కు ధరకాస్తు చేసుకోవాలన్నారు. క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుని మరుసటి రోజుకి స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ తేదీన జిల్లా RTA కార్యాలయంలో ఉదయం ఫోటో దిగి, డిజిటల్ సంతకం చేసి సాయంత్రం ఆయా లేర్నర్ లైసెన్సు(LR) ధృవ పత్రన్ని క్యాంపు కార్యాలయంలో తీసుకోవాలని తెలిపారు.



## తూప్రాన్‌లో పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే న్యూస్ :- మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పద్మశాలి సంఘం ఎన్నికల్లో నూతనంగా జరిగాయి. గౌరవ అధ్యక్షులుగా బొడ్డు నాగభూషణం , నంద్యాల శ్రీనివాస్ , స్వర్గం వెంకట్ నారాయణ, అధ్యక్షులుగా నంద్యాల దుర్గా ప్రసాద్ ,ప్రాదన కార్యదర్శి కొండా రాజు, ఉపాధ్యక్షులు నంద్యాల శ్రీదర్, గాడిపల్లి నవీన్,దర్పల్లి బిక్షపతి, తాటి గోపాల్, యువజన గౌరవ అధ్యక్షులు బొడ్డు రాఘవెందర్ ,దర్పల్లి బిక్షపతి ,స్వర్గం శ్రీకాంత్, నంద్యాల నాగరాజు ,శివ ప్రకాష్ ప్రాజ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, కిట్స్ పంపిణీ



ఖమ్మం: కల్లూరు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, కిట్స్ పంపిణీ చేశారు. కల్లూరు పోలీస్ స్టేషన్ లో జరిగిన స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , ఎసిపి రామానుజంలు ముఖ్యఅతిథిలుగా పాల్గొని నియోజకవర్గం లోని ఐదు మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న (పోలీస్ శాఖ వారు ఎంపిక చేసిన ) విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, కిట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర, ఎసిపి రామానుజం, సి.ఐ హనుమా లు మాట్లాడుతూ..విద్యార్థులు చదువును ఆయుధంగా చేసుకొని సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కాంక్షించారు.ఈకార్యక్రమంలో.... పలువురు ప్రజా ప్రతినిధులు, పోలీస్.శాఖ అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు లు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలపై కదం తొక్కిన పెన్షనర్లు భారీ నిరసన ప్రదర్శన, ధర్నా

నేలకొండపల్లి: అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్లు కదం తొక్కారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు చేతబట్టి నేలకొండపల్లి పట్టణంలో భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్టిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపీచంద్, నెల్లూరి వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని అనేక ఏళ్లుగా ప్రభుత్వాలకు విన్నవించిన ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పెన్షనర్ల పట్ల పాలకులకు ఉన్న నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుందన్నారు.



# గోరింటాకు సంప్రదాయాన్ని విద్యార్థులకు పరిచయం చేసిన పాఠశాల



ఖమ్మం : పాఠాలతో పాటు సంస్కృతి , సంప్రదాయాలకు నిలయం అయిన శ్రీ రామకృష్ణ విద్యాలయం లో ఆషాడమాసం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి . ఆషాడ మాసంలో వాతావరణ మార్పు కు అనుగుణం గా మన శరీరాన్ని కూడా చల్లబరచడం లో ఏంతో సహాయం చేసే గోరింటాకు విశిష్టతను పిల్లలకు వివరించి వారికి గోరింటాకు ను అద్ది ఒక వేడుక లాగా జరిపామని పాఠశాల ప్రధానాచార్య సంతోషా గౌతం తెలిపారు . ప్రతీ సంప్రదాయం వెనుక సైన్స్ ఉన్నది అని అది పిల్లలకు తెలిపి వాళ్ళు అవి పాటించేలా చేయటం ప్రతీ పాఠశాల ఒక్క భాద్యత అని పాఠశాల అధ్యక్షులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అన్నారు . ఇప్పుడు గోరింటాకు అమ్మాయిలకే పరిమితి అవుతోంది , మెహెందీ పేరున రసాయనాలు కలిపినవి పెట్టుకుంటూ ఉన్నారని మన చిన్నతనం లో అబ్బాయిలు కూడా చాలా ఆసక్తిగా పెట్టుకునే వాళ్ళం అని , అది మళ్ళీ ఇక్కడ శ్రీ రామకృష్ణ విద్యాలయం లో చూడటం ఆనందంగా ఉన్నదని పాఠశాల సెక్రెటరీ ఎన్ శ్రీనివాస రావు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఆచార్యులు , మాతాజీలు , పిల్లలు , పోషకులు , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

